


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 08 మార్చి 2022 సంపుటి : 03 సంచిక : 180 పేజీలు : 4 వెల : రూ 3-00


# ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం

అమరావతి: ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. ఉద్యోగుల వయో పరిమితి వయస్సు 62 ఏళ్లకు పెంపు ప్రతిపాదన బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. జిల్లాల పునర్విభజనపై కేబినెట్ చర్చించింది.ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈనెల 25 వరకూ కొనసాగించాలని నిర్ణయంవెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం ప్రారంభమైంది. దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డికి కేబినెట్ సంతాపం తెలిపింది. 2 నిమిషాలు సీఎం వైఎస్ జగన్, మంత్రులు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. గవర్నర్‌ను దూషిస్తూ, గవర్నర్ ప్రసంగం ప్రతులను టీడీపీ సభ్యులు చించి గవర్నర్‌పై విసిరేయడంపై బీఏసీ సమావేశంలో టీడీపీ సభ్యుడు అచ్చెన్నాయుడిపై సీఎం జగన్ సీరియస్ అయ్యారు. గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకోవడంపై మంచి పద్ధతి కాదని అచ్చెన్నాయుడికి సీఎం జగన్ హితవు పలికారు. గతంలో ఇలాంటి సంస్కృతి ఎన్నడూ లేదనే సంగతిని సీఎం జగన్ గుర్తుచేశారు. గవర్నర్ వయసులో పెద్దవారని, ఆయనకు మనం గౌరవం ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎం జగన్ తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్టును వేగవంతం చేసేందుకు కేంద్రంతో సంప్రదింపులు జరుగుతున్నాయని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ చెప్పారు. ఎంఎస్‌ఎంఈలకు రూ. 2363.2 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందించామని అన్నారు. వైఎస్సార్ జగన్ బడుగు వికాసం కింద షెడ్యూల్ కులాల పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. పారిశ్రామిక నైపుణ్యం కోసం రెండు విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా మైక్రోసాఫ్ట్ అప్‌స్కిల్లింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. 2.98 లక్షలకు గాను 2.87 లక్షల ఫిర్యాదులు పరిష్కరించామని గవర్నర్ తన ప్రసంగంలో వివరించారు. వైఎస్సార్ చేయూత ద్వారా 45-60 ఏళ్ల మహిళలకు రూ.9,100 కోట్లు అందించామని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ తెలిపారు. వైఎస్సార్ కాపు నేస్తం కింద ఐదు విడతల్లో రూ. 75 వేల చొప్పున ఆర్థిక సాయం చేసినట్లు పేర్కొన్నారు. కాపు నేస్తం కింది ఇప్పటివరకు రూ. 981.88 కోట్లు అందించామని తెలిపారు. ఈబీసీ నేస్తం కింద ఏడాదికి రూ. 15 వేల చొప్పున సాయం చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధి కోసం రూ.6,400 కోట్ల వ్యయంతో 3 వేల కిలో మీటర్ల పొడవున 2 లైన్ల రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాడిగా ఉందని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. 2023 జూన్ నాటికి పోలవరం పూ?ర్తి చేసేలా యుద్ధ ప్రాతిపదిక పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వేగవంతమైన అభివృద్ధికి వ్యూహాత్మక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. భావనపాడు, రామాయపట్నం, మచిలీపట్నం వద్ద 3 ఓడరేవుల అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రైతు భరోసా కింద ప్రతి రైతుకు రూ. 13,500 చొప్పున ఆర్థిక సాయం అందజేసినట్లు గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ తెలిపారు. ఇప్పటివరకు 52.38 లక్షల మంది రైతులకు రూ. 20, 162 కోట్ల సాయం చేశామని పేర్కొన్నారు. 9 గంటల ఉచిత విద్యుత్ పథకం కింద 18.55 లక్షల మంది రైతులకు ప్రయోజంన చేకూర్చినట్లు గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ తెలిపారు. 2021-2022లో రూ.9,091 కోట్ల వ్యయంతో రైతులుకు ప్రయోజనం చేకూర్చామని పేర్కొన్నారు. వైఎస్సార్ నేతన్న నేస్తం కింద 81,703 మంది లబ్ధిదారులకు రూ. 577 కోట్ల సాయం చేసినట్ల తెలిపారు. జగనన్న చేదోడు పథకం కింద రజకులు, నాయీ బ్రహ్మణులకు రూ. 583 కోట్ల సాయం అందించినట్లు పేర్కొన్నారు. జగనన్న తోడు ప్రథకం కింద చిరు వ్యాపారులకు రూ.1,416 కోట్ల సాయం అందజేసినట్లు గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ తెలిపారు. వైఎస్సార్ వాహన మిత్ర కింద ఆటో, టాక్సీ డ్రైవర్లకు రూ. 770 కోట్ల సాయం చేశామని చెప్పారు. వైఎస్సార్ ఆసరా కింద స్వయం సహాయక సంఘాలకు 12,758 కోట్ల సాయం, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.2,354 కోట్లు అందించామని అన్నారు. జగనన్న వసతి దీవెన కింద 18.77 లక్షల మంది విద్యార్థులకు రూ.2,304 కోట్లు జమ చేశామని తెలిపారు. కొత్తగా 16 మెడికల్ కాలేజీలు



ప్రతిపాదించామని అన్నారు. శ్రీకాకుళం జిల్లా పలాసలో కిడ్నీ పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. ఉద్యోగుల వయో పరిమితిని 60 నుంచి 62 ఏళ్లకు పెంచామని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ తెలిపారు. 2020-2021 ఏడాదికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 16.82 శాతం సమగ్ర వృద్ధి సాధించిందని అన్నారు. మన బడి నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి జరుగుతోందని, తొలి దశలో రూ.3,669 కోట్లు ఖర్చు చేసి 17,715 పాఠశాలను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. 44.5 లక్షల మంది తల్లులకు అమ్మఒడి కింద రూ. 13,023 కోట్లు అందజేశామని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ తెలిపారు.

## కేబినెట్ భేటీలో సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు



అమరావతి: కేబినెట్ భేటీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే రెండేళ్లు క్షేత్రస్థాయిలోనే ఎమ్మెల్యేలు ఉండాలన్నారు. ఎమ్మెల్యేలతో త్వరలోనే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంపై ప్రజల్లో విస్తృత చర్చ జరగాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చామని సీఎం వైఎస్ జగన్ అన్నారు.

## 'టీడీపీ వారికి ఆవేశం ఎక్కువ'



అమరావతి: టీడీపీ వారికి ఆవేశం ఎక్కువని, క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకుంటారని మంత్రి బొత్స సత్యనారాయణ ఎద్దేవా చేశారు. టీడీపీ నేతలు ఎప్పుడు ప్రజల కోసం, దీర్ఘకాల నిర్ణయాలు తీసుకోరని విమర్శించారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంత్రి బొత్స నారాయణ సచివాలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ' చంద్రబాబు స్వార్థం కోసం నిర్ణయాలు తీసుకుంటారు.ప్రజల కోసం, దీర్ఘకాల నిర్ణయాలు వారు తీసుకోరు. శాసనసభ చట్టాలను చేయవద్దంటే ఎలా కుదురుతుంది. రాజ్యాంగానికి లోబడే వ్యవస్థ అయినా పని చేయాలి. ఇది చర్చనీయాంశం. దీనిపై చర్చ జరగాలి. 2024 వరకు ఉమ్మడి రాజధాని హైదరాబాదు అని చట్టం చేశారు. శివరామకృష్ణ కమిటీని వేసి రాజధాని నిర్ణయం తీసుకోవాలన్నారు. కానీ చంద్రబాబు నారాయణ కమిటీ వేసి నిర్ణయం తీసుకున్నారు. ఆ ప్రకటన ఏదైనా పార్లమెంట్‌కు పంపలేదు. కాబట్టి హైదరాబాదే 2024 వరకు రాజధానే. గత ప్రభుత్వం రాజధాని వ్యవహారం లో చట్టబద్ధంగా వ్యవహరించలేదు.పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన చేస్తున్నాం' అని బొత్స తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే

గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ఎమ్మెల్యే మేరుగ నాగార్జున స్పష్టం చేశారు. 40 ఏళ్ల అనుభవం ఉన్న చంద్రబాబు తన ఎమ్మెల్యేల చేత ఇలా చేయించడం దారుణమని, గవర్నర్ మాట్లాడుతుంటే గవర్నర్ ప్రసంగ ప్రతులని చింపి విసరడమంటే దుర్మార్గమన్నారు.

# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవే..

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రి మండలి సోమవారం సమావేశమైంది. మంత్రి మండలి సమావేశం ప్రారంభం కాగానే దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి మృతిపై కేబినెట్ సంతాపం తెలిపింది. సీఎం వైఎస్ జగన్, మంత్రులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సమావేశంలో మంత్రి మండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

మంత్రి మండలి కీలక నిర్ణయాలు

స్టేట్ వక్ఫ్ ట్రిబ్యునల్‌లో 8 రెగ్యులర్, 4 అవుట్ సోర్సింగ్ పోస్టులకు కేబినెట్ ఆమోదం.

రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసుకున్న వారికి తెలుగుతో పాటుగా ఉర్దూను సెకెండ్ లాంగ్వేజ్‌గా చదువుకునేందుకు అవసరమైన చట్ట సవరణకు కేబినెట్ ఆమోదంకర్నూలుకు చెందిన ఇండియన్ డెఫ్ టెన్నిస్ కెప్టెన్, 2017 డెఫ్ ఒలింపిక్స్‌లో కాంస్య పతక విజేత షేక్ జాఫ్రిన్‌కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో గోదాముల నిర్మాణానికి స్టాంప్ డ్యూటీ మినహాయింపు బిల్లుకు కేబినెట్ ఆమోదం. తూనికలు, కొలతలశాఖలో నిబంధనలు అమలు కోసం మెరుగైన చర్యలు.డిప్యూటీ కంట్రోలర్ పోస్టును జాయింట్ కంట్రోలర్(అడ్మిన్) పోస్టుకు పెంచుతూ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం.నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి పరిపాలనాపరమైన అనుమతులకు మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్‌రూ.1234 కోట్ల రూపాయిలతో మూడు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణంరామాయపట్నం, భావనపాడు, మచిలీపట్నం పోర్టుల నిర్మాణానికి రూ.8741కోట్ల రుణ సమీకరణప్రభుత్వం గ్యారంటీకి కేబినెట్ ఆమోదం.బెంగుళూరు?కడప, విశాఖపట్నం?కడప నడుమ వారానికి మూడు విమాన సర్వీసులు ఇప్పటికే కడప నుంచి పలు విమాన సర్వీసులు వీటికి అదనంగా కొత్త సర్వీసులకు ఆమోదంమార్చి 27 నుంచి సర్వీసులు ప్రారంభంఈ మేరకు ఇండిగోతో ఏపీఏడీసీఎల్ ఒప్పందం.. కేబినెట్ ఆమోదంసర్వీసులు మొదలైన తర్వాత ఏడాదికి రూ.15 కోట్ల మేర మద్ధతు ఇవ్వనున్న రాష్ట్ర ప్రభుత్వంఅనంతపురం జిల్లా మడకశిర నియోజకవర్గంలో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు ?2 కింద చెరువులకు నీళ్లుదీని కోసం బైపాస్ కాలువ నిర్మాణం.. రూ.214.85 కోట్ల ఖర్చు. ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదంపశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పడతదిక గ్రామం వద్ద ఉప్పుటేరుపై 1.4 కిలోమీటర్ల మేర రెగ్యులేటర్? బ్రిడ్జి నిర్మాణంపరిపాలనా పరమైన అనుమతులకు కేబినెట్ ఆమోదంపశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం



మల్లవ్రరు వద్ద రెగ్యులేటర్? బ్రిడ్జి? లాకుల నిర్మాణానికి పరిపాలనా పరమైన అనుమతులకు కేబినెట్ ఆమోదంకర్నూలు జిల్లా ఆళ్లగడ్డలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న డిగ్రీ కాలేజీలో 24 టీచింగ్ పోస్టులు, 10 నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం ఆర్చరీ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత కుమారి జ్యోతి సురేఖ వెన్నంకు డిప్యూటీ కలెక్టర్ నియామకానికి సంబంధించిన ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం

తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులపై అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బిల్లుకు కేబినెట్ ఆమోదం

# ఉగాది నుంచి కొత్త జిల్లాల పాలన



విజయవాడ,మార్చి 7, (న్యూస్ పల్స్)ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ప్రసంగించారు. కోవిడ్ వల్ల రెండేళ్ల నుంచి దేశం, రాష్ట్రం క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొన్నాయి. ప్రభుత్వానికి ఉద్యోగులను మూలస్తంభాలుగా భావిస్తున్నాం. ఉద్యోగుల వయో పరిమితిని 60 నుంచి 62 ఏళ్లకు పెంచాం. 2020-21 ఏడాదికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 16.82 శాతం సమగ్ర వృద్ధి సాధిస్తుంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ పేర్కొన్నారు. వైయస్ఆర్ చేయూత ద్వారా 45-60 ఏళ్ల మహిళలకు రూ.9,100 కోట్లు అందించామని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ తెలిపారు. వైయస్ఆర్ కాపు నేస్తం కింద ఐదు విడతల్లో రూ. 75 వేల చొప్పున ఆర్థిక సాయం చేసినట్లు పేర్కొన్నారుఉగాది నుంచి కొత్త జిల్లాల్లో పాలన ప్రారంభం అవుతుంది. విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో మెరుగైన వృద్ధి. పాలన కింద స్థాయికి వరకు విస్తరించేలా గ్రామ సచివాలయాలు పని చేస్తున్నాయి.మన బడి నాడు ? నేడు కింద ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి.తొలి దశలలో రూ.3,669 కోట్లు ఖర్చు చేసి 17,715 పాఠశాలలను అభివృద్ధి చేశాం.44.5 లక్షల మంది తల్లులకు అమ్మ ఒడి కింద రూ.13,023 కోట్లు అందజేశాం.జగనన్న వసతి దీవెన కింద 18.77 లక్షల మంది విద్యార్థులకు రూ.2,304 కోట్లు జమ.కొత్తగా 16 మెడికల్ కాలేజీలను ప్రతిపాదించాం.శ్రీకాకుళం జిల్లా పలాసలో కిడ్నీ పరిశోధన కేంద్రం ఏర్పాటు.రైతు భరోసా కింద ప్రతి రైతుకు రూ.13, 500 చొప్పున ఆర్థిక సాయం అందించాం. ఇప్పటి వరకు 52.38 లక్షల మంది రైతులకు రూ.20,162 కోట్ల సాయం.9 గంటల ఉచిత విద్యుత్ పథకం కింద 18.55 లక్షల మంది రైతులకు ప్రయోజనం.2021-22లో రూ.9,091 కోట్ల వ్యయంతో రైతులకు ప్రయోజనం చేకూర్చాం. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2,04,758 గా ఉంది. వైఎస్ఆర్ నేతన్న నేస్తం కింద 81,703 మంది లబ్ధిదారులకు రూ.577 కోట్లు అందించాం. వైఎస్ఆర్ వాహన మిత్ర పథకం కింద ఆటో, టాక్సీ డ్రైవర్లకు సాయం. జగనన్న చేదోడు పథకం కింద రజకులు, నాయిబ్రాహ్మణులకు రూ.583 కోట్లు సాయం. 2.7 లక్షల ఆటో, టాక్సీ డ్రైవర్లకు రూ.770 కోట్ల సాయం. జగనన్న తోడు పథకం కింద చిరు వ్యాపారులకు రూ.1,416 కోట్ల సాయం.వైఎస్ఆర్ ఆసరా కింద 78.75 లక్షల మందికి సాయం. స్వయం సహాయక సంఘాలకు రూ.12,758 కోట్లు అందించాం.వైఎస్ఆర్ కాపు నేస్తం కింద ఐదు విడతల్లో ఒక్కొక్కరికీ రూ.75వేల చొప్పున సాయం.కాపు నేస్తం కింద ఇప్పటి వరకు రూ.981.88 కోట్లు అందించాం.ఈబీసీ నేస్తం కింద ఏడాదికి అర్హులైన ఒక్కొక్కరికీ రూ.15వేల సాయం. వైఎస్ఆర్ నేతన్న నేస్తం కింద 81,703 మంది లబ్ధిదారులకు రూ.577 కోట్ల సాయం.జగనన్న తోడు పథకం కింద చిరు వ్యాపారులకు రూ.1,416 కోట్ల సాయం.వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం కింద రూ.2,354 కోట్లు అందించాం.వైఎస్ఆర్ చేయూత ద్వారా 45-60 ఏళ్ల మహిళలకు రూ.9100 కోట్లు.పాలన కింది స్థాయి వరకు వెళ్లేందుకు గ్రామ సచివాలయాలు పని చేస్తున్నాయి.విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో మెరుగైన అభివృద్ధి.రైతులు, మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చేయూత.దేశ జీడీపీ 7.3 శాతం తగ్గింది.2020-21 ఏడాదికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 16.82శాతం సమగ్రాభివృద్ధి సాధిస్తుంది. గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధి కోసం రూ.6,400 కోట్లు వ్యయం.3 వేల కి.మీ పొడవైన 2 లైన్ల రోడ్లను అభివృద్ధి చేస్తున్నాం.పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాడి.2023 జూన్ నాటికి పోలవరం పూర్తి చేసేలా యుద్ధ ప్రాతిపదికన పనులు.వేగవం తమైన అభివృద్ధికి వ్యూహాత్మకమైన మౌలిక సదుపాయాలు. భావనపాడు, రామాయపట్నం, మచిలీపట్నం వద్ద 3 ఓడరేవుల అభివృద్ధి.

# అసెంబ్లీ సాక్షిగా టీడీపీ వికృత చేష్టలు.. సీఎం జగన్ సీరియస్

అమరావతి: అసెంబ్లీ సాక్షిగా తొలిరోజే టీడీపీ సభ్యులు వికృత చేష్టలతో నీచ సంప్రదాయానికి తెరలేపారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ప్రసంగానికి అడ్డుపడుతూ దిగజారుడు రాజకీయాలకు పాల్పడ్డారు. గవర్నర్ గోబ్యాక్ అంటూ టీడీపీ సభ్యులు నినాదాలు చేయడంతో పాటు, గవర్నర్ ప్రసంగ పత్రులను చించివేశారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. గవర్నర్‌ను దూషిస్తూ, ప్రసంగం ప్రతులను టీడీపీ సభ్యులు



చించి ఆయనపై విసిరేయడంపై బీఏసీ సమావేశంలో టీడీపీ సభ్యుడు అచ్చెన్నాయుడిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీరియస్ అయ్యారు. గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకోవడంపై మంచి పద్ధతి కాదని హితవు పలికారు. గతంలో ఇలాంటి సంస్కృతి ఎన్నడూ లేదన్నారు. గవర్నర్ వయసులో పెద్దవారని, ఆయనకు గౌరవం ఇవ్వాలని సీఎం అన్నారు.

## ఈనెల 25 ఏపీ వరకు శాసన సభా సమావేశాలు

అమరావతి మార్చ్ 7 ఆంధ్రప్రదేశ్ శాసన సభా సమావేశాలు ఈనెల 25 వరకు జరగనున్నాయి. దాదాపు 13 రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని ఈరోజు జరిగిన బీఏసీ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించింది. బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ బిశ్వ భూషణ్ ప్రసంగం అనంతరం స్పీకర్ చాంబర్‌లో స్పీకర్ తమ్మినేని సీతారాం అధ్యక్షతన బీఏసీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీ సీఎం జగన్‌తో పాటు పలువురు మంత్రులు, టీడీపీ నేత అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశాల నిర్వాహణపై ఇరుపార్టీలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మంగళవారం దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డికి ఉభయ సభలు సంతాప తీర్మానంతో సమావేశం ముగుస్తుంది. 11వ తేదీన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వచ్చే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.

# సంపాదకీయం

మంగళవారం 08 మార్చి 2022

## రాజ్యాంగ వ్యవస్థల మధ్య రాజకీయ వివాదాలు

అటు ఏపీ కావచ్చు.. ఇటు తెలంగాణ కావచ్చు... రాజ్యంగ వ్యవస్థల మధ్య వివాదం తీవ్రమవుతోంది. ఏపీ హైకోర్టుతో సర్కార్ ఢీ అంటుంటే.... తెలంగాణలో గవర్నర్ తో కేసీఆర్ ప్రభుత్వం ఢీ అంటోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజధాని అమరావతి విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి 3 రాజధానుల నిర్ణయాన్ని మార్చుకోవాలని ప్రతిపక్ష పార్టీల నాయకులు పదేపదే విజ్ఞప్తి చేస్తున్నారు. హైకోర్టు తీర్పు జగన్ సర్కార్ కు చెంపపెట్టు అని, ఇప్పటికైనా రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలను జగన్మోహన్ రెడ్డి మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రాజధాని అమరావతి విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రతిపక్ష పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కానీ అధికార పార్టీ నాయకులు మాత్రం మూడు రాజధానులను ఏర్పాటు చేసి తీరుతామని స్పష్టం చేస్తున్నారు. హైకోర్టు తీర్పిచ్చినా మూడు రాజధానులపై వెనక్కు తగ్గేది లేదని తేల్చి చెప్తున్నారు. తాజాగా ఏపీ హోం శాఖ మంత్రి మేకతోటి సుచరిత తాము మూడు రాజధానుల ఏర్పాటుకు కట్టుబడి ఉన్నామని తేల్చి చెప్పారు. తాజాగా హైకోర్టు తీర్పు నేపథ్యంలో తాము సుప్రీంకోర్టుకు వెళతామని, హైకోర్టు తీర్పును సుప్రీం లో సవాల్ చేస్తామని మేకతోటి సుచరిత పేర్కొన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ తమ విధానమని ఆమె స్పష్టం చేశారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని జగన్మోహన్ రెడ్డి కాంక్షిస్తున్నారని మేకతోటి సుచరిత స్పష్టంచేశారు. రాజధాని ఎక్కడ ఉండాలి అన్న అంశం రాష్ట్రం పరిధిలోనిదని కేంద్రం చెప్పిందని సుచరిత పేర్కొన్నారు.రాజధాని పై శాసన నిర్ణయాధికారం లేదని కోర్టు చెప్పిందని పేర్కొన్న ఆమె కోర్టు అభిప్రాయం పై పెదవి విరిచారు. రాజధాని పై శాసన నిర్ణయాధికారం లేదని చెప్పే వారికి అవగాహన లేదని మేకతోటి సుచరిత వ్యాఖ్యానించారు. అమరావతి ప్రాంతం శాసన రాజధానిగా ఉంటుందని, తాము అమరావతిని రాజధానిగా కొనసాగిస్తామని మేకతోటి సుచరిత వెల్లడించారు. ఇక ఇప్పటికే మూడు రాజధానులు నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని ఏపీ మంత్రులు చెప్పిన విషయం తెలిసిందే.ప్రజలకు పరిపాలనను దగ్గరికి తీసుకు రావడానికే తమ ప్రభుత్వం పని చేస్తుందని ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించిన విషయం తెలిసిందే. పరిపాలన వికేంద్రీకరణ తమ ప్రభుత్వ విధానమని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. మూడు రాజధానులు ఏర్పాటు చేసి తీరుతామని ఆయన వెల్లడించారు. ఇక హైకోర్టు తీర్పును అధ్యయనం చేసిన తర్వాత సుప్రీం కోర్టుకు వెళ్లాలా వద్దా అన్నది నిర్ణయం తీసుకుంటామని బొత్స సత్యనారాయణ వెల్లడించారు. ఇక తెలంగాణలోనూ రాజకీయాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. హుజురాబాద్ పరాభవం నేపథ్యంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, కేంద్రంపై యుద్ధం ప్రకటించినప్పటి నుంచి రాజకీయ వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. చివరకు, రాజ్యాంగ వ్యవస్థల మధ్య రాజకీయ వివాదాలు చోటు చేసుకునే స్థాయికి పరిస్థితి దిగజారింది. ఇప్పుడు మరో మెట్టెక్కి పతాక స్థాయికి చేరుకుంది. రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి మధ్య ఉండవలసి రాజ్యాంగ సంబంధాలపై రాజకీయ విబేధాలు ప్రభావం రోజురోజుకు మరింత పస్ఫుటం అవుతోంది. ఇప్పటికే గణతంత్ర వేడుకలపై ఆ ప్రభావం కనిపించింది. రాజ్ భవన్ వేదికగ జరిగిన అధికార వేడుకల్లో ముఖ్యమంత్రి, మంత్రులు పాల్గొనలేదు. అదే విధంగా మేడారం జాతర సందర్భంగాను, రాష్ట్ర ప్రభుత్వం ప్రోటోకాల్ నిబంధనలను పాటించలేదు. నిజానికి, ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్రంపైన, కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీపైన రాజకీయ యుద్ధాన్ని మాత్రమే కాదు, రాజ్యాంగంపై కూడా యుద్ధాన్ని ప్రకటించారు. రాజ్యాంగం తిరగరాయాలనే ప్రతిపాదన చేశారు. సో.. సహజంగానే, ఆయన గవర్నర్' ను గౌరవించడం తమకు అవమానం అనుకుని ఉండవచ్చును. అందుకే, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభంలో ఆనవాయితీగా వస్తున్న గవర్నర్ ప్రసంగాన్నితొలిగించారు. గవర్నర్ పాత్ర, ప్రమేయం లేకుండానే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే, కొత్త విధానానికి ముఖ్యమత్రి శ్రీకారం చుట్టారు. అయితే, ఇప్పుడు ఈ నిర్ణయం రాజకీయంగానే కాదు, రాజ్యంగపరంగానూ వివాదంగా మారింది. ఇంతవరకు, ప్రభుత్వ నిర్ణయాన్ని రాజకీయ పార్టీలు, రాజకీయ విశ్లేషకులుమాత్రమే తాపు పట్టారు. కానీ, ఇప్పుడు గవర్నర్ తమిళిసై స్పందించారు.. బడ్జెట్ సెషన్స్‌లో గవర్నర్ ప్రసంగం లేకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల కొనసాగింపులో భాగంగానే.. బడ్జెట్ సమావేశాలు ఉంటాయన్న ప్రభుత్వ వైఖరి సరికాదని తప్పుబట్టారు. ప్రభుత్వం 5 నెలల తర్వాత సమావేశాలు నిర్వహిస్తూ.. కొనసాగింపు అనడం అనైతికమని దుయ్యబట్టారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు గమనించాలని గవర్నర్ పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా సమాఖ్య స్ఫూర్తిని కొనసాగిస్తూ.. ఆర్థిక బిల్లును ప్రవేశపెట్టేందుకు సిఫార్సు చేశామని ప్రకటించారు. సిఫార్సుకు సమయం తీసుకునే స్వేచ్ఛ తనకు ఉందని తెలిపారు. గవర్నర్ ప్రసంగం లేకపోవడం వల్ల గతేడాది ప్రభుత్వ పనితీరుపై చర్చించే అవకాశాన్ని కోల్పోతున్నారని తమిళిసై పేర్కొన్నారు. సోమవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభంవుతున్న నేపథ్యంలో రాజ్యాంగ వ్యవస్థల మధ్య ఏర్పడి ఈ రాజకీయ వివాదం ఇంకెన్ని మలుపులు తిరుగుతుందనే ఆసక్తికర చర్చ రాజకీయ వర్గాలో సాగుతోంది.

# ఏపీకి కేంద్ర మంత్రులు క్యూ...

విజయవాడ, మార్చి 7, కేంద్ర కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అలా వెళ్లారు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇలా ఏపీలో అడుగు పెట్టారు. ఒక రోజు పర్యటనకు ఆమె రాష్ట్రానికి వచ్చారు. అనంతపూర్ జిల్లా లోని గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద నాసిన్ అకాడమి భూమి పూజ కార్యక్రమమలో ఆమె పాల్గొంటారు. ఈ ఇద్దరే కాదు, గత కొంత కాలంగా కేంద్ర మంత్రులు క్యూ'కట్టి ఏపీకి వస్తున్నారు. వచ్చిపోవడమే కాదు,వరాలు కురిపిస్తున్నారు. పాలసముద్రం సమీపంలో ఈరోజు నిర్మలమ్మ భూమి పూజ చేస్తున్న నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, పరోక్ష పన్నులు ఽ నార్కోటిక్స్ (నాసిన్) విషయాన్నే తీసుకుంటే, ఇది మాములు అకాడమీ కాదు, నేషనల్ అకాడమీ. అంతే కాదు, రూ.730 కోట్ల వ్యంతో నిర్మిస్తున్న నాసిన్' కేంద్రం దక్షిణాదిలో రెండో అతిపెద్ద శిక్షణ కేంద్రం. ఐఆర్ఎస్‌లకు (ఇండియన రెవెన్యూ సర్వీసెస్) ప్రొబెషనరీలో భాగంగా ఇక్కడ శిక్షణ నిర్వహించనున్నారు. అన్నిటినీ మించి ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీలో భాగంగా 2014లో మంజురైన అకాడమీకి ఇప్పుడు భూమి పూజ చేస్తున్నారు. అలాగే, తాజాగా పోలవరంలో పర్యటించిన కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ రాష్ట్ర విభజన చట్టంలో చెప్పిన ప్రకారం పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతి పనినీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి ప్రాజెక్టును పూర్తిచేస్తాయని.. కానీ ఆర్థిక భారమంతా కేంద్రమే భరిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏ అవసరం వచ్చినా సహకరిస్తామని.. ఇది ప్రధాని మోదీ మాటగా చెబుతున్నానని షెకావత్ తెలిపారు.అంతేకాదు పునరావాసం విషయంలోనూ కేంద్ర మంత్రి స్వరంలో మార్పు వచ్చింది. ఇంతవరకు, పునరావాసం విషయంలో కేంద్రం కొర్రీలు పెడుతూ వచ్చిన విషయం తెలిసిందే. కానీ, ఇప్పుడు కేంద్ర మంత్రి షెకావత్ పోలవరం నిర్వాశితుల కాలనీలలో సందర్శించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో అనేక ఏళ్లుగా జీవించి, ఆ ప్రాంతంతో మమేకమైన ప్రజలను ఆ ఊరి నుంచి పునరావాస కాలనీలకు తీసుకొచ్చేసి మన పని అయిపోయిందనుకోవడం సరికాదు. వాళ్ల ఇబ్బందులు తెలుసుకోవాలి. చిన్నపిల్లలను చూసినట్లు చూడాలి, అటూ కొత్త స్వరం వినిపించారు.మళ్లీ వచ్చి మరిన్ని కాలనీలు సందర్శిస్తానని మాటిచ్చారు. ముంపు బాధితులందరికీ ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీ టీ) పథకం ద్వారా పరిహారం అందించాలన్నారు.నిజానికి, గతంలోనూ కేంద్ర ప్రభుత్వం హామీలు ఇచ్చింది, కానీ, అవి ఆచరణలోకి రాలేదు, కానీ, ఈ సారి కేంద్ర మంత్రి ఇచ్చిన హామీలు ఎందుకో అమలవుతాయనిపిస్తోందని, అధికార వర్గాలు అంటున్నాయి. నిజానికి, షెకావత్ కంటే ముందు, జనవరి (2022)లో ఏపీలో పర్యటించిన కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కూడా పోలవరం పూర్తి చేసి రైతుల కష్టాలు తీరుస్తామన్నారు. మరో వంక గడ్కరీ,తమ శాఖకు సంబంధించి అనేక వరాలు ప్రకటించారు, శంఖు స్థాపనాలు చేశారు. ఆంధ్ర ప్రదేశ్'లో 31 జాతీయ రహదారుల ప్రాజెక్టులు, 20 రోడ్లు, ఇతర ప్రాజెక్టులను

ముఖ్యమంత్రి జగన రెడ్డి, మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి విజయవాడలో వర్చువల్‌గా ప్రారంభించారు. రోడ్ల అభివృద్ధికి రూ.3 లక్షల కోట్లు కేటాయిస్తామని గడ్కరీ అన్నారు. రాష్ట్రంలో 6 గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలు నిర్మిస్తున్నామన్నారు. 2024 లోగా రాయ్‌పుర్‌-విశాఖ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మిస్తాం. నాగ్‌పుర్‌-విజయవాడ మధ్య గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మిస్తాం. బెంగళూరు-చెన్నై మధ్య మరో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మిస్తాం. రూ.5 వేల కోట్లతో చిత్తూరు-తంజావూర్ ఎక్స్‌ప్రెస్ హైవే.పూర్తి చేస్తామని గుక్కతిప్పుకోకుండా నగడ్కరీ, వరాల జల్లులు కురిపించారు. కేంద్ర మంత్రులు కురిపించిన వరాలు అన్నీ, నిజం అవుతాయా, కార్యరూపం దలుస్తాయా అనే విషయం ఎలా ఉన్నా, కేంద్ర మంత్రుల వరస పర్యటనలు, వరాల జల్లులు రాజకీయంగా బీజేపీ ఏపీ మీద కన్నేసిందనేందుకు సంకేతమా అంటే, కాదనలేమని, రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. నిజానికి గత సంవత్సరం (2021) నవంబర్ 'లో కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, తిరుపతి పర్యటన మొదలు ఏపీపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టిందని, ఇక ఇప్పుడు రానున్న రెండు సంవత్సరాలో పోలవరం పూర్తి చేయడంతో పాటుగా, మరి కొన్ని విభజన హమీలను అమలు చేయడం ద్వారా, రాష్ట్రంలో బీజేపీ పొలిటికల్ స్పేస్ పెంచుకునే ప్రయత్నం చేస్తోందని, పరిశీలకులు అంటున్నారు.అయితే, రాష్ట్రంలో ఇటు టీడీపీ, అటు వైసీపీ బలంగా ఉన్న నేపద్యంలో బీజేపీకి ఆశించిన ఫలితం దక్కుతుందా , అంటే అనుమానమే అంటున్నారు.

# మరో కిడ్నీ వ్యాధుల ఖిల్లా



విజయవాడ, మార్చి 7, కిడ్నీ సంబంధిత వ్యాధులు అంటే ఇప్పటి వరకూ ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లా గుర్తుకొచ్చేది. అయితే ఈ లిస్ట్ లో మరో జిల్లా చేరింది.. ఆ జిల్లాలో తెలుగురాష్ట్రాలకు జీవ నదిలో ఒకటైన కృష్ణా నది ప్రవర్తిస్తోంది.. అయినప్పటికీ సరైన తాగు నీరు దొరక్క.. ఎక్కువ మంది అపరిశుభ్రమైన నీరు తాగి.. కిడ్నీ వ్యాధుల బారినపడుతున్నారు. అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. దీంతో జిల్లా వాసులు కృష్ణానది తమ ఊళ్ళ పక్కన ఉన్నప్పటికీ తమకు మంచినీరు అందక ఈ రకంగా కిడ్నీలు పాడై ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఉద్దానం ఏరియాలా ఇపుడు కృష్ణా జిల్లోని అనేక ప్రాంతంలోనూ కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నవారు పెరిగిపోతున్నారు. కృష్ణ జిల్లాలోని అనేక ప్రాంతాల్లోని ప్రజలు కిడ్నీ వ్యాధి బారిన పడుతున్నారు. ఇప్పటికే ఈ వ్యాధిబారిన పడి అనేక మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. వందలాది మంది చికిత్స తీసుకుంటున్నారు. జిల్లాలోని ఎ.కొండూరు మండలంలో అనేక గ్రామాల్లో కిడ్నీ బాధితులు రోజురోజుకీ పెరిగిపోతున్నారు. చైతన్యనగర్, దీప్లానగర్, చీమలపాడు, పెద్దతండా, మాన్‌సింగ్ తండా, రేపూడితండా, కంభంపాడు, లక్ష్మీపురం వంటి అనేక గ్రామాల్లోని గ్రామస్థుల్లో వందల కొద్దీ కిడ్నీ వ్యాధిబారిన పడుతున్నారు. ఈ వ్యాధిబారిన పడినవారు చికిత్స కోసం వేలకు వేలు ఖర్చు పెడుతున్నారు. ఇప్పటికే చాలా మంది డయాలసిస్ చేయించుకొంటేగానీ జీవించలేని స్టేజ్ కు వచ్చారని తెలుస్తోంది. అయితే కొంతమంది కిడ్నీ బాధితులు డయాలసిస్ చేయించుకోవాల్సి ఉండగా ఆర్థిక పరిస్థితి సహకరించక.. దేవుడి మీద భారం వేసి కాలం వెళ్లదీస్తున్నట్లు తెలుస్తోంది.అధికారుల లెక్కల ప్రకారం.. ఎ.కొండూరు మండలంలో 20మంది ప్రస్తుతం డయాలసిస్ చేయించుకుంటున్నారు. అయితే డయాలసిస్ చేయించుకున్న వారు సైతం మృతి చెందుతున్నారు. దీంతో చాలా మంది గ్రామస్థులు తమ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబ సభ్యులను రక్షించుకోవడం కోసం ఉన్న ఆస్తులను సైతం అమ్మకాన్ని పెడుతున్నారు. నెలల తరబడి చికిత్సనందిస్తున్నారు. తమ ఆర్థిక పరిస్థితికి మించి ఖర్చు పెడుతున్నారు. తమ ఇంట్లో సభ్యులను కాపాడుకోవడం కోసం ఎంత చికిత్స ఇప్పిస్తున్నా ప్రాణాలు దక్కించుకోలేక పోతున్నామని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చీమలపాడు, దీప్లానగర్ తండాలోని పలువురు కిడ్నీ వ్యాధిబారిన పడుతున్నారు. బాధితులకు చికిత్సను అందించడం కోసం బాధిత కుటుంబాలు అప్పు చేసి మరీ లక్షలు ఖర్చు చేశారు. డయాలిసిస్ చేయించుకుంటూనే ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఆ కుటుంబ సభ్యులకు అప్పులు మిగిలాయి. మరోవైపు కిడ్నీ బాధితులు తమను ప్రభుతం ఆదుకోవాలని.. చికిత్సనందించాలని కోరుతున్నారు. కనీసం తమకు ప్రభుత్వం ఫించను అయినా ఇప్పించమని ఇప్పటికే చాలామంది అధికారులను అడిగామని.. తమ సమస్యను పలువురు నేతలకు విన్నవించుకున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయితే ఇలా ఈ మండలంలోని వారు కిడ్నీ వ్యాధుల బారిన పడడానికి కారణం.. ఇక్కడ ఉన్న గ్రామాల్లోని తాగునీటిలో ఫ్లోరైడ్, సిలికాన్ అధికంగా ఉండడమే అని అధికారులు ఎప్పుడో గుర్తించారు.. పరిష్కారంగా పరిశుభ్రమైన తాగునీటి అందించేలా కృష్ణానది నీటిని ఇక్కడకు తీసుకుని రావాలని.. ఇప్పటికే పైప్ లైన్స్ కూడా ఏర్పాటు ప్రతిపాదన కూడా చేశారు. అయినప్పటికీ ఎటువంటి ప్రతిపాదనలు అమలుకు నోచుకోలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# అనంతలో ప్రోటోకాల్ రగడ..

అనంతపురం, మార్చి 7, కాబోయే ఐఆర్ఎస్ అధికారుల శిక్షణా కేంద్రం నాసిన్ శంఖుస్థాపన కార్యక్రమం- ఆదిలోనే హంస పాదు. ఈ జాతీయ స్థాయి నైపుణ్య సంస్థ ఇక్కడ మొదలు పెట్టీపెట్టక ముందే.. వైసీపీ, బీజేపీ నాయకుల మధ్య లుకలుకలు. ప్రొటోకాల్ పోరాటాలు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నంతపురం జిల్లాలో పర్యటించారు. జిల్లాలోని గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద నాసిన్ అకాడమీ పనుల శంకుస్థాపనకు విచ్చేసిన సందర్భంగా ప్రొటోకాల్ వివాదం రాజుకుంది. కేంద్ర అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని ఎంపీ గోరంట్ల మాధవ్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశారు. ఆహ్వాన పత్రికలో తన పేరు లేదని వాపోయారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపీ డిమాండ్ చేశారు.నాసిన్ అంటే నేషనల్ అకాడెమీ ఫర్ కస్టమ్స్ అండ్ ఇన్ డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ నార్కోటిక్స్. దీన్నే షార్ట్ గా పిలిస్తే నాసిన్ అంటారు. ఈ జాతీయ సంస్థను ఆంధ్రప్రదేశ్‌లోని హిందూపూర్ నియోజకవర్గంలోని పాలసముద్రంలో స్థాపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పాలసముద్రం వద్ద నాసిన్ అకాడమీ పనుల శంకుస్థాపనకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ విచ్చేశారు. అయితే, ఆహ్వాన పత్రికలో స్థానిక పార్లమెంటు సభ్యులు గోరంట్ మాధవ్ తన పేరు లేదంటూ రచ్చకు దిగారు. కేంద్ర అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూపూర్ లో స్థాపించనున్న ఈ నేషనల్ లెవల్ ఇన్‌స్టిట్యూషన్ కి ఈ ప్రాంత ఎంపీ, ఎమ్మెల్యేలను ఆహ్వానించక పోవడంతో మాకు తీరని అన్యాయం జరిగిందని. తీవ్ర నిరసన గళం వినిపించారు.ప్రజాస్వామ్యంలో పాలకులు నియంతృత్వంతో పోవద్దని సూచించారు.కాబోయే ఐఏఎస్ అధికారులకు ఉత్తరాకండ్ మసూరీలో ఎలాగైతే ట్రైనింగ్ ఇస్తారో. ఫ్యూచర్ ఐపీఎస్ ఆఫీసర్లకు హైదరాబాద్ సర్దార్ వల్లభాయ్ పోలీస్ అకాడెమిలో ఎలా శిక్షణ ఇస్తారో. హిందూపూర్-నియోజకవర్గంలోని పాలసముద్రంలో స్థాపించ బోతున్న నాసిన్ లో ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారులను అలాగే ట్రైనప్ చేస్తారని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఏపీలో తాము స్థాపించబోతున్న ఈ జాతీయ స్థాయి నైపుణ్య శిక్షణా సంస్థ నిర్మానానికి తొలి విడతగా రూ. 729 కోట్ల రూపాయలను ఇస్తున్నామనీ. ఇప్పటికే ఏపీ మంత్రి బుగ్గన గజేంద్ర మోక్షం కామెంట్లకు తానెంతగానో చలించిపోయాననీ.. అన్నారు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్. ఏపీ మొత్తానికి తాము ఇప్పటికిప్పుడు మేలు చేయక పోయినా. హిందూపూర్ లోని ఈ పాలసముద్రానికి మాత్రం ఎంతో కొంత సాయం చేస్తున్నందుకు సంతృప్తిగా ఉందన్నారు.నిర్మలమ్మ ప్రసంగం కొనసాగుతుండగానే.. మరొక పక్క స్థానిక ఎంపీ గోరంట్ల మాధవ్ అనుకున్నట్టుగానే తన అసంతృప్తి మొత్తం వెళ్లగక్కారు. కేంద్ర మంత్రి దృష్టికి విషయం తీసుకెళ్లారు. ఎంపీ గోరంట్ల స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలకు జరిగిన అన్యాయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సరే. బుగ్గన గజేంద్ర మోక్షం కామెంట్లకు వచ్చిన రియాక్షన్ ఎంపీ గోరంట్ల ప్రోటోకాల్ అసంతృప్త వ్యాఖ్యలకు వచ్చినట్టు కనిపించలేదు. ఆ తర్వాతైనా దీనికి కేంద్ర మంత్రి నుంచి స్పందన వస్తుందా? తెలియాల్సి ఉంది.

# గౌతమ్ రెడ్డి పేరు పెడతారా..?

నెల్లూరు, మార్చి 7,మేకపాటి మెరిట్స్ కళాశాల స్థలం అగ్రికల్చర్ యూనివర్శిటీకి ఇస్తా.. నా కుమారుడు గౌతమ్ రెడ్డి పేరు పెట్టండి' అంటూ దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి తండ్రి, మాజీ ఎంపీ రాజమోహన్ రెడ్డి ఇటీవల ప్రభుత్వానికి సందేశం పంపారు. అయితే.. ఆయన మొరను సీఎం జగన్ రెడ్డి ఇంతవరకూ పట్టించుకున్న పాపాన పోలేదు. 245 కోట్ల రూపాయల విలువైన సుమారు 110 ఎకరాల భూమిని, అందులోని భారీ కట్టడాలతో సహా ప్రభుత్వానికి ఇస్తానని, తన కుమారుడి పేరు పెట్టాలని మీడియా ముందుకొచ్చి మరీ రాజమోహన్ రెడ్డి చెప్పారు. ఆయన అలా చెప్పడం వెనుక ఆంతర్యం ఏమిటో అంతు చిక్కడం లేదంటున్నారు. దీని వెనుక ఏదో రహస్యం లేకపోలేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి. దానమిస్తా మొర్రో అన్నా.. జగన్ దానిని పెడచెవిన పెట్టడంలోని ఆంతర్యం ఏమిటో అని ఏపీ ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు.మేకపాటి రాజమోహన్ రెడ్డి చాలా కాలంగా సైలెంట్ గా ఉన్నారు. కొడుకు గౌతమ్ ఆకస్మిక మృతితో ఆయన కాస్త యాక్టివ్ అయ్యారు. తాను స్వయంగా కష్టపడి సంపాదించిన సొమ్ముతో మెట్టప్రాంతం ఉదయగిరిలో వంద ఎకరాల విస్తీర్ణంలో మేకపాటి మెరిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేశారు. రాజకీయ కార్యకలాపాల కూడా ఏళ్ల తరబడి అక్కడి నుంచి ఆయన కొనసాగించారు. అయితే.. తన పేరు మీద ఉన్న కళాశాలకు తన కుమారుడు గౌతమ్ రెడ్డి పేరు పెట్టడం చాలా ఈజీ.. అలా చేయకుండా అగ్రికల్చర్ యూనివర్సిటీకి ఇస్తాను గౌతమ్ రెడ్డి పేరు పెడితే అనడం వెనక ఏదో పెద్ద రహస్యమే దాగుందనే ప్రచారం స్థానికంగా జరుగుతోంది.ఉన్నట్టుండి అకస్మాత్తుగా ఈ యూనివర్శిటీ పేరు తెర మీదకు రావడానికి కారణం లేకపోలేదంటున్నారు. గౌతమ్ రెడ్డి జీవించి ఉన్నప్పుడు ఉదయగిరిలో ప్రభుత్వం అగ్రికల్చర్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తే 120 కోట్లకు ఈ భూమిని ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నారట. దానికి సంబంధించి సెక్రటేరియట్ లో ఫైల్ కూడా మూవ్ అయిందట. గౌతమ్ బ్రతికి ఉంటే అది పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చేదనే ప్రచారం జరుగుతోంది. గౌతమ్ రెడ్డి ఉన్నప్పుడే ఫైల్ పై సంతకాలు కూడా చేశారని, అందుకు సంబంధించిన నిధులు మాత్రం ఇంకా రాలేదని రాజమోహన్ రెడ్డి దృష్టికి వచ్చిందట. దాంతో ముందుగానే ఒక మాట వేసి పెడితే అసలు సంగతి బయటకు వస్తుందని రాజమోహన్ రెడ్డి ఇలా భూమి, భవనాలు ఇస్తానన్నారని అనుకుంటున్నారు.కానీ.. ఇంత జరుగుతున్నా జగన్ నుండి ఆ ఊసే లేకపోవడంతో మరిన్ని అనుమానాలకు తావిస్తోందంటున్నారు. దాంతోపాటు రాజమోహన్ రెడ్డికి జగన్ ఎలాంటి ప్రాధాన్యమూ ఇవ్వడం లేదని అంటున్నారు. దీంతో గౌతమ్ రెడ్డి ఉన్నప్పుడు ఫైల్ పై సంతకం చేసింది నిజమైతే.. డబ్బులు రాకపోయినా కనీసం కొడుకు పేరైనా నిలబడుతుందనేది రాజమోహన్ రెడ్డిలో చిన్న ఆశ అట. చూడాలి మరి ఏం జరుగుతుందో!

# వైసీపీ ఎమ్మెల్యేలో అసంతృప్తి

ఒంగోలు, మార్చి 7, వైసీపీ ఎమ్మెల్యేల్లో అసంతృప్తి ఉంది. కానీ అది బయటపడే సమయం వచ్చింది. ఏ నిర్ణయం జగన్ తీసుకున్నా ఎమ్మెల్యేలను సంప్రదించకుండానే నిర్ణయం తీసుకుంటున్నారు. ఇది ఎమ్మెల్యేలకు మింగుడు పడటం లేదు. 151 ఎమ్మెల్యేలు తన వల్లనే, తన బొమ్మ వల్లనే గెలిచారని జగన్ భావించవచ్చు. కానీ అందులో ఇరవై నుంచి నలభై శాతం మంది ఎమ్మెల్యేలు తమ సొంత సత్తాతో గెలుపొందారనడంలో అతిశయోక్తి లేదు. జగన్ ఇమేజ్ వారి గెలుపునకు కొంత యాడ్ అయింది అంతే. కానీ గత మూడేళ్ల నుంచి తమ నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి, నియామకాల పట్ల వారిలో అసహనం కనపడుతుంది ఆంధ్రప్రదేశ్ లోని అధికార పార్టీకి చెందిన ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్యేలు నాకు వ్యక్తిగతంగా పరిచయం. నేను జర్నలిజంలో ఉన్నప్పుడు వారు రాజకీయంగా కార్పొరేటర్ స్థాయి కూడా కాదు. యూత్ కాంగ్రెస్ నేతగా ఒకరు, కార్పొరేటర్ గా గెలవలేని మరొకరు ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నారు. వారి పేర్లు చెప్పటం అప్రస్తుతం. కానీ వారితో మాట్లాడిన తర్వాత తెలిసిందేమిటంటే వైసీపీ ఎమ్మెల్యేల్లో అత్యధిక మంది హ్యాపీగా లేరు. వారు చెప్పేది ఒక్కటే. తాము గతంలోనూ ముఖ్యమంత్రులను చూశామని, నియోజకవర్గాల్లో నిర్ణయాలకు ఎమ్మెల్యే నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్న తర్వాతనే ప్రకటించేవారు. కానీ జగన్ అలా కాదు. నామినేటెడ్ పోస్టుల దగ్గర నుంచి జిల్లాల విభజన వరకూ ఎమ్మెల్యేల ప్రమేయం లేకుండానే చేసేశారు. తమ అనుచరులకు, తమ విజయం కోసం కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులు ఇప్పించుకోవాలని ఎవరికైనా ఉంటుంది. కానీ కులాలు, మతాలు పేరిట జగన్ తాను అనుకున్న వారికే పదవులు ఇవ్వడంతో వారిలో చాలా వరకు అసంతృప్తి బయటపడుతోంది.ప్రకాశం జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే అయితే ఏకంగా తాను పార్టీ మారేందుకు కూడా సిద్ధమని చెబుతున్నారు. జిల్లాలను ఇష్టారాజ్యాంగ విభజిస్తూ ఇన్నేళ్లుగా కాపాడుకుంటూ వస్తున్న తమ రాజకీయ సౌధాన్ని జగన్ కూల్చేశారని వారు అభిప్రాయపడుతున్నారు. మార్కాపురం ను జిల్లా కేంద్రంగా చేయకపోవడం, కందుకూరును నెల్లూరు జిల్లాలో కలపడం వంటి వాటిపై నేతలు గుర్రుగా ఉన్నారు. అయితే ఇంకా రెండేళ్ల సమయం ఉండటంతో ఇప్పటికిప్పుడు ఎమ్మెల్యేలు బయటపడకపోవచ్చు. కానీ సమయం వస్తే తమ రాజకీయ జీవితాన్ని వదులుకునేందుకు వారు సిద్ధంగా లేరన్నది మాత్రం వారి మాటల్లో బయటపడుతోంది. వచ్చే ఎన్నికల నాటికి వైసీపీ ఎమ్మెల్యేల్లో కొందరు ఖచ్చితంగా పార్టీని వీడటం ఖాయంగా కన్పిస్తుంది.



# అడ్డు అదుపు లేకుండా ఇసుక అక్రమాలు

కాకినాడ, మార్చి 7, ఇసుక ఎప్పుడూ డిమాండ్ వున్న వస్తువు. కొంతమంది నేతలు ఇసుక నుంచి కూడా కరెన్సీ పిండేస్తారు. తూర్పు గోదావరిలో ఇసుక అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. సబ్ కాంట్రాక్ట్ లు పేరుతో దోచేస్తున్నారు. అనుమతి లేకుండా కొన్ని చోట్ల, నిబంధనలకు విరుద్ధంగా ఇంకొన్నిచోట్ల అడ్డంగా తవ్వేస్తున్నారు. జిల్లాలో ఇసుకాసురులు చెలరేగిపోతున్నారు. కొన్ని చోట్ల అధికార పార్టీ ఛోటా నేతలు.. సబ్ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అందినకాడికి తవ్వుకుపోతున్నారని ఆరోపిస్తున్నారు. బోట్స్‌మన్ సొసైటీలైనా, ఓపెన్ ర్యాంపులైనా? వెనక రాజకీయ నాయకుల హస్తం ఉంటోంది. లారీకి 500 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే అనుచరులు కొన్ని ర్యాంపుల్లో చక్రం తిప్పుతుంటే,ది జిల్లాలో పలువురు ఎమ్మెల్యేలు వెనుక ఉండి కథ నడిపిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అనుమతి లేకపోయినా? గోదావరి తీరంలో ఇప్పుడు ఎక్కడ చూసినా పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలు జరిగిపోతున్నాయి. రాజమండ్రి రూరల్ వెంకటనగరంలోని పట్టా భూముల్లో ఇష్టానుసారం తవ్వేస్తున్నారు. గోదావరి లంక భూముల్లో ఎక్కడ చూసినా ఇసుకాసురులు పెట్టిన గోతులే కనిపిస్తాయి.

# చంద్రబాబుకు తప్పని ఇబ్బందులు



గుంటూరు, మార్చి 7, రాజధాని అమరావతి విషయంలో చంద్రబాబుకు కొంత ఇబ్బందులు తప్పేట్లు కన్పిస్తున్నాయి. మూడు రాజధానుల అంశాన్ని చంద్రబాబు వ్యతిరేకిస్తున్నారు. దీంతో ఆ యా ప్రాంతాలపై రాజకీయంగా ప్రభావం స్పష్టంగా కన్పిస్తుంది. అమరావతి అన్ని ప్రాంతాలకు దగ్గరే. దానిని ఎవరూ కాదనరు. అమరావతిగా రాజధాని ప్రాంతాన్ని అందరూ అంగీకరించారు. కానీ హైకోర్టును కర్నూలులో పెట్టాల్సిన చంద్రబాబు దానిని కూడా అమరావతిలో నెలకొల్పారు. దీంతో రాయలసీమ వాసులకు సహజంగానే ఆగ్రహం కల్గిస్తుంది. అమరావతిని మరో హైదరాబాద్ లా మార్చేస్తున్నారని సీమ ప్రాంత వాసులు అభిప్రాయపడుతున్నారు. కర్నూలుకు కనీసం హైకోర్టు ఇవ్వకుండా చంద్రబాబు సీమకు ద్రోహం చేశారన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. జగన్ వచ్చిన తర్వాత న్యాయరాజధానిని కర్నూలులో పెడతామని చెప్పారు. అందుకే గత ఎన్నికల్లో చంద్రబాబుకు రాయలసీమ జిల్లాల్లో కేవలం మూడు అసెంబ్లీ స్థానాలు మాత్రమే వచ్చాయి. ఇప్పుడు న్యాయస్థానం తీర్పు చెప్పినా దానికి కారణం చంద్రబాబు అని ప్రజలు నమ్ముతారు.ఇక ఉత్తరాంధ్ర కూడా అన్ని రంగాల్లో వెనకబడి ఉంది. విశాఖ ఇప్పటికే అభివృద్ధి చెందిన ప్రాంతం. అక్కడ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ పెట్టాలని జగన్ ప్రతిపాదించారు. ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ వస్తే విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు అభివృద్ధి చెందే అవకాశముంది. ఉత్తరాంధ్రలో గత ఎన్నికల్లో ఆరు స్థానాలను మాత్రమే టీడీపీ గెలుచుకుంది. ఈ పరిస్థితుల్లో చంద్రబాబు పదే పదే అమరావతి నామస్మరణం చేయడం వల్ల ఆయనకు నష్టం చేకూరుతుందని టీడీపీ నేతలే అభిప్రాయపడుతున్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతానికి ఎప్పుడూ న్యాయం జరగలేదు. చంద్రబాబు 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నా ఈ ప్రాంతాలకు ప్రత్యేకంగా ఒనగూరిన ప్రయోజనం లేదు. ఇప్పుడు ఎన్నికల ప్రచారానికి వెళ్లి తాను ఆ ప్రాంతాలను అభివృద్ధి చేస్తానని చంద్రబాబు ఇచ్చే హామీలను ప్రజలను నమ్ముతారా? అన్నది సందేహమే. ఎందుకంటే చంద్రబాబు హామీలకు 2019 కు ముందే విలువ లేకుండా పోయింది. అమరావతి, పోలవరం తప్ప ఆయనకు మరో ధ్యాస లేకుండా పోయిందన్న పేరు వచ్చింది. అందుకే హైకోర్టు తీర్పుతో టీడీపీ స్వల్పకాలికంగా సంతోషంలో ఉన్నా దీర్ఘకాలంలో నష్టం తప్పదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# విజిలెన్స్ దాడులు

విశాఖపట్నం మార్చి 7, వంట నూనెపై కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయి స్తున్నరన్న సమాచారం మేరకు విశాఖ నగరంలో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు పలు మార్ట్ లలో విస్తత సోదాలు చేపట్టారు. ఈ మేరకు జిల్లాలో ఐదు బందాలుగా ఏర్పడి సోదాలు నిర్వహిస్తునట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. విశాఖ విఐపి రోడ్, బుల్లయ కాలేజ్ కూడలి వద్ద స్పెన్సర్స్లో సోదాలు నిర్వహించారు. మధురవాడ విజేత సూపర్ మర్కెట్ లో వంట నూనె ను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లుగా గుర్తించినట్లు విజి లెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అదన పు ఎస్పి స్వరూపరాణి తెలిపా రు. అనకాపల్లి వద్ద నూనె తయారీ కేంద్రం నిర్వహకుడు మిల్లర్ తూనికల్లో అక్ర మాలు గుర్తించి కేసు నమోదు చేసిన ట్లు వెల్లడించారు. ఇకపై సోదాలు కొనసాగుతాయని స్పష్టం చేసిన విజిలెన్స్ అధికారులు వంట నూనె విక్రయలపై అధిక ధరలు వసూలు చేస్తే నేరుగా విజిలెన్స్ అధికారులకు సమాచారమివ్వాలని సూచించారు.

# పోలవరానికి 55 వేల కోట్లు= సోము



విజయవాడ,మార్చి 7, (న్యూస్ పల్స్)పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ. 55 వేల కోట్లు నిధులు ఇచ్చింది ఏపీ బీజేపీ చీఫ్ సోము వీర్రాజు అన్నారు. ఆదివారం ఆయన మిడియాతో మాట్లాడుతూ.. డబ్బులు డ్రా చేయాలని తపన తప్ప ప్రాజెక్టులు గురించి రాష్ట్ర ప్రభుత్వం అలోచన చేయడం లేదని ఆయన మండిపడ్డారు. రాయలసీమలో ఉండే నీటి సమస్యపై ఈ నెల 19 న రాష్ట్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగా కడప లో బీజేపీ భారీ ఎత్తున ధర్నా చేవడుతున్నట్లు ఆయన వెల్లడించారు. రాయలసీమను రత్నాలసీమగా చూడాలని ప్రయత్నం చేస్తున్నామని, కేంద్రం ఇచ్చిన ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గతంలో చంద్రన్న బాట, ప్రస్తుతం రైతు భరోసా కేంద్రాలు, జగనన్న ఆరోగ్య కేంద్రాలు, సచివాలయాలు కట్టారని ఆయన అన్నారు.ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం కింద నగరంలో 16 లక్షలు ఇల్లు, పంచాయతీల్లో 5 లక్షలు ఇల్లు నిర్మిస్తామని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 40 వేలు కోట్లు జగనన్న కాలనీలకు ఉపయోగించారని ఆయన ఆరోపించారు. అవి జగనన్న కాలనీ కాదు మోడీ కాలనీలు అని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికలలో బీజేపీ, జనసేన కలసి ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.

# ఏపీలో ఉర్దూను రెండో భాషగా గుర్తిస్తూ చట్ట సవరణ

అమరావతి : ఏపీ అధికార భాషా చట్టం 1966 సవరణకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఉర్దూను రెండో భాషగా గుర్తిస్తూ చట్ట సవరణ చేశారు. 35 అజెండా అంశాలపై ఏపీ కేబినెట్లో చర్చించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తొలుత దివంగత మంత్రి, మంత్రివర్గ సహచరుడు గౌతమ్ రెడ్డి ఆకస్మిక మృతి పట్ల ఏపీ కేబినెట్ సంతాపం తెలిపింది. జిల్లాల విభజనకు సంబంధించి వచ్చిన అభ్యంతరాలపై మంత్రివర్గం చర్చించింది.

# గన్నవరానికి ఇంటి పోరు...

విజయవాడ, మార్చి 7,వల్లభనేని వంశీ. మొదటినుంచీ వార్తల్లో ఉండే వ్యక్తి. ఇటీవల కాలంలో మోస్ట్ కాంట్రవర్సీ లీడర్. టీడీపీ జెండాతో గెలిచి.. పార్టీకి పంగనామాలు పెట్టాడని తమ్ముళ్లు తెగ ఫైర్ మీదున్నారు. వైసీపీతో అంటకాగుతూ.. నరంలేని నాలుకతో నోటికొచ్చినట్టు వాగుతున్నాడంటూ మండిపడుతున్నారు. నారా లోకేశ్- భువనేశ్వరిలపై అడ్డగోలు వ్యాఖ్యలు చేసి.. మహిళాలోకంతో ఛీ కొట్టించుకున్నారు. కొడాలితో స్నేహం చేస్తూ.. ఆయనలానే ఈయనా రోడ్డున పడుతున్నారు. తన తల్లిని అవమానించిన ఆ నలుగురి సంగతి చూస్తానంటూ నారా లోకేశ్ ఇప్పటికే శపథం చేశారు. వల్లభనేని వంశీపై స్ట్రాంగ్ రివేంజ్ కోసం ఇప్పటినుంచే పావులు కదుపుతున్నారని తెలుస్తోంది. కృష్ణా జిల్లా గన్నవరం నుంచి టీడీపీ తరఫున రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు వంశీ. గన్నవరం తెలుగుదేశం పార్టీకి కంచుకోట. కమ్మ ఇలాఖా. అక్కడ టీడీపీకి తిరుగులేని చరిత్ర. గన్నవరంలో ఇప్పటికీ ఐదుసార్లు టీడీపీ జెండా ఎగిరింది. పసుపు జెండా వదిలేయడంతో.. ఈసారి వల్లభనేనికి ఓటమి తప్పదంటున్నారు. ఇప్పటికే నియోజక వర్గ ప్రజలు, ప్రత్యేకించి కమ్మ వర్గీయులు వంశీని తమ శత్రువుగా చూస్తున్నారు. ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పేందుకు మహిళలు రెడీగా ఉన్నారు. ప్రజలే కాకుండా.. వంశీని ఓడించేందుకు టీడీపీ హైకమాండ్ సైతం నేరుగా దృష్టి పెట్టింది. అందుకే బలమైన అభ్యర్థి కోసం వేట మొదలుపెట్టింది. 2014లో తొలిసారి ఎమ్మెల్యేగా బరిలోకి దిగిన వంశీకి 9 వేలకు పైగా మెజారిటీ వచ్చింది. 2019లో జగన్ వేవ్‌లో మెజారిటీ 990కి పడిపోయింది. ఇదంతా సైకిల్ గుర్తుపై పోటీ చేస్తే. ఈసారి వంశీ వైసీపీ కండువాతో బరిలో దిగితే.. ఆ మాత్రం ఓట్లు కూడా రాకపోవచ్చని అంచనా. గన్నవరంలో పార్టీ తరఫున బలమైన అభ్యర్థి కోసం వెతుకుతోంది టీడీపీ. గతంలో ఒక్కడి నుంచే ఓసారి ఎమ్మెల్యేగా గెలిచిన.. గద్దె రామ్మోహన్ అయితే బాగుంటుందని అధిష్ఠానం భావిస్తున్నా.. ఆయన మాత్రం విజయవాడ తూర్పును వదిలేది లేదంటున్నట్టు తెలుస్తోంది. గద్దె కాకపోతే దాసరి అయినా బలమైన కేండిడేట్ అవుతారని అంచనా వేస్తోంది. దాసరి బాలవర్ధనరావు గతంలో రెండుసార్లు గన్నవరం నుంచి గెలిచారు. గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు. అక్కడ ఎలాంటి ప్రాధాన్యం లేకపోవడంతో.. ప్రస్తుతం తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పిలిస్తే వచ్చేసేందుకు.. టీడీపీ నుంచి పోటీ చేసేందుకు ఆయన సైతం సిద్ధమేనట. ఇక, గన్నవరంలో వైసీపీ విషయానికి వస్తే.. వల్లభనేనిని కరివేపాకులా వాడుకుని వదిలేసే అవకాశమే ఎక్కువ అంటున్నారు. ఇప్పటికే భువనేశ్వరి విషయంలో వంశీ చేసిన వ్యాఖ్యలతో వైసీపీకి తీవ్ర డ్యామేజీ జరిగింది. మహిళాలోకమంతా భగ్గుమంటోంది. అలాంటి వంశీని తాము ఓన్ చేసుకుంటే.. అసలుకే ఎసరు రావడం ఖాయమనే భావనలో ఉంది వైసీపీ. ఇప్పటికే వల్లభనేని తమవాడేనని ఓపెన్‌గా చెప్పుకోలేని దుస్థితి. పలువురు నేతలు.. వంశీతో తమకేం సంబంధం లేదని.. ఆయన తమ పార్టీ కాదంటూ.. పదే పదే దూరం జరుగుతున్నారు. కేవలం కొడాలి నాని మాత్రమే వంశీని వెంటేసుకుని తిరుగుతున్నారు.

దొందు దొందే కాబట్టి. వల్లభనేనిపై బాగా నెగటివ్ టాక్ వచ్చింది కాబట్టి.. ఆయనను వైసీపీ తరఫున పోటీలో దించే ఛాన్స్ తక్కువే అంటున్నారు. ఒకవేళ కొడాలి ప్రెజర్‌తో టికెట్ ఇచ్చినా ఆయన గెలవడం మాత్రం అంత ఈజీ కానే కాదు. గన్నవరం వైసీపీలో గ్రూపుల కుమ్ములాటలు ఎక్కువ. 2014లో వంశీ మీద పోటీ చేసి ఓడిన దుట్టా రామచంద్రరావుది ఒక వర్గం కాగా.. 2019లో ఓడిన యార్లగడ్డ వెంకటరావుది ఇంకో గ్రూపు. మధ్యలో వంశీది మూడో ముఠా. వచ్చే ఎలక్షన్‌లో వంశీకి టికెట్ ఇస్తే.. ఆ ఇద్దరు ఎదురు తిరగడం ఖాయం. అసలు వల్లభనేనికి టికెట్ రావడం చాలా కష్టం అంటున్నారు. ఒకవేళ వంశీనే పోటీ చేసినా.. ఆయన్ను ఎలాగైనా ఓడించి తీరాలని టీడీపీ పంతం పట్టింది. గన్నవరం ప్రజలు, మహిళలు, కమ్మ వర్గీయులు సైతం.. వంశీకి దిమ్మ తిరిగే షాక్ ఇచ్చేందుకు ఎన్నికల కోసం కాచుకూర్చున్నారు. అందుకే, ఈసారి గన్నవరం పోరు రంజుగా సాగనుందని అంటున్నారు.

# ప్రతిపక్ష నేత లేకుండా అసెంబ్లీ

విజయవాడ, మార్చి7, (న్యూస్ పల్స్): ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సరికొత్త సంస్కృతికి నాంది పలుకుతున్నాయి. అసెంబ్లీ సమావేశా అంటేనే అధికార పక్షాన్ని, ప్రతి పక్షాలు ఇరుకన పెట్టడం. ప్రజా సమస్యలపై, ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపుతూ ప్రతిపక్ష నాయకుడు ప్రశ్నలు సంధించడం. కానీ ఏపీ రాజకీయాల్లో ఈ సంస్కృతి క్రమేణ తగ్గుతున్నట్లు కనిపిస్తోంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అప్పటి ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి సహా వైసీపీ ఎమ్మెల్యేలు ఎవరూ దాదాపు రెండున్నరేళ్లు అసెంబ్లీకి హాజరుకాలేదు.. తాజాగా జగన్ సీఎంగా ఉన్న సమయంలో ప్రతిపక్షనేత చంద్రబాబు సభకు హాజరుకాలేదు. కేవలం టీడీపీ ఎమ్మెల్యేలు మాత్రమే అసెంబ్లీకి హాజరై కాసేపటికే వాకౌట్ చేస్తూ బయటకు వెళ్లిపోయారు.అప్పట్లో స్పీకర్ కోడెల వైఖరిని నిరసిస్తూ వైసీపీ ఎమ్మెల్యేలు జగన్ సహా అందరూ సభ నుంచి వెళ్లిపోయారు..మళ్లీ హాజరు కాలేదు.. ప్రజాసమస్యలపై తాము మాట్లాడుతుంటే పదేపదే కట్ చేస్తుండడం, మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడంపై అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ అసెంబ్లీలోనే ప్రశ్నించారు.. అంతేగాక సభకు నమస్కారం పెట్టి వెళ్లిపోయారు. ఆ తర్వాత అసెంబ్లీకి హాజరు కాకుండా జనాల్లోకి వెళ్లారు జగన్.. రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారు.. తాజాగా అసెంబ్లీలో తన కుటుంబం గురించి తప్పుగా మాట్లాడారంటూ సభకు నమస్కారం పెట్టి వెళ్లిపోయారు చంద్రబాబు..వస్తే మళ్లీ సీఎంగానే సభలోకి అడుగుపెడతానన్నారు.గత అసెంబ్లీ సమావేశాల్లో తన సభ నుంచి వెళ్లిపోయిన ఆయన ఈ సమావేశాలకు హాజరుకాలేదు. అసలు పార్టీ ఎమ్మెల్యేలు ఎవరూ హాజరుకాకూడదని మొదట నిర్ణయించారు..కానీ ఎందుకో ఆ నిర్ణయాన్ని మార్చుకుని ఎమ్మెల్యేల వరకూ సభకు హాజరయ్యారు. అప్పట్లో వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరుకాకపోవడంపై టీడీపీ తీవ్ర స్థాయిలో తప్పు బట్టింది.. ప్రజాసమస్యలపై ప్రస్తావించడానికి అసెంబ్లీకి హాజరుకానీ ఎమ్మెల్యేలు అదే ప్రజధనంతో జీతాలు ఎలా తీసుకుంటారంటూ అనేకసార్లు మంత్రులు విమర్శించేవారు.. అదే మాట వైసీపీ నుంచి తాము ఎదుర్కోవాల్సి ఉంటుందనుకున్నారో ఏమో గానీ టీడీపీ ఎమ్మెల్యేలయితే సభకు హాజరయ్యారుప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యేలు ప్రజా నమస్యలు ప్రస్తావించడానికి అసెంబ్లీ నమావేశాలు జరుగుతాయి..ప్రజాస్వామ్యంలో అధికారపార్టీని నిలదీసే హక్కు ప్రతిపక్ష పార్టీలకు ఉంటుంది.. అసెంబ్లీలో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించవచ్చు.. ఏదైనా బిల్లు పెడితే ఓటింగ్ లో పాల్గొనవచ్చు.. అధికారపార్టీ తప్పులను ఎత్తి చూపాలి..కాని ఇప్పుడు అలా జరగకపోవడం ప్రజలకు ఇబ్బంది కలిగించే అంశమే.ఏపీ అసెంబ్లీలో ప్రతిపక్ష టీడీపీ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఎవరూ ఊహించని విధంగా గవర్నర్ ప్రసంగానికి అడ్డుతగిలింది. సభ ప్రారంభమై గవర్నర్ ప్రసంగం మొదలు పెట్టగానే పెద్ద ఎత్తున నినాదాలు చేశారు టీడీపీ సభ్యులు. రాజ్యాంగ వ్యవస్థలను కాపాడలేని గవర్నర్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఒక దశలో వెల్‌లోకి వచ్చి ప్రసంగ ప్రతులను చించేసి పోడియంపైకి విసిరేశారు ప్రతిపక్ష సభ్యులు. వారి నినాదాలు, ఆందోళనతో దాదాపు 20 నిమిషాలు గవర్నర్ ప్రసంగానికి తీవ్ర ఆటంకం కలిగింది. వారి నినాదాల మధ్యే ప్రసంగాన్ని కంటిన్యూ చేశారు గవర్నర్. టీడీపీ సభ్యుల తీరుపై సీఎం జగన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సభలోకి మార్షల్స్ వచ్చే సమయానికి టీడీపీ సభ్యులు వాకౌట్ చేసి బయటకు వచ్చేశారు.

# రాష్ట్రంలో మీడియా హక్కులను హరిస్తున్నారు: బుచ్చయ్య చౌదరి



అమరావతి: రాష్ట్రంలో మీడియా హక్కులను ప్రభుత్వం హరిస్తోందని టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి విమర్శించారు. సోమవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. రాజ్యాంగ వ్యతిరేక చర్యలను ప్రశ్నించాల్సిన గవర్నర్ స్పందించడం లేదని, అందుకే గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకున్నామని బుచ్చయ్య చౌదరి స్పష్టం చేశారు.కాగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ప్రసంగాన్ని అడ్డుకుంటూ టీడీపీ సభ్యులు సభలో నినాదాలు చేశారు. ప్రసంగ ప్రతులను చించివేసి గాల్లోకి విసిరారు. గవర్నర్ ప్రసంగం మధ్యలోనే సభ నుంచి టీడీపీ సభ్యులు వాకౌట్ చేయబోయారు. అయితే.. గవర్నర్ తిరిగి వెళ్లే దారిలో టీడీపీ ప్రజాప్రతినిధులు వెళ్లనీయకుండా మార్షల్స్ అడ్డుకున్నారు. మండలికి కూడా వెళ్లకుండా అడ్డుకుంటారా..? అంటూ టీడీపీ ఎమ్మెల్సీ నారా లోకేష్ మండిపడ్డారు. సభలో మాట్లాడనివ్వడం లేదని.. కనీసం లాబీల్లో కూడా ఉండనివ్వరా అంటూ కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కనిగిరి లో ఆర్ టి ఓ కార్యాలయం ఏర్పాటు చేయాలి

### -టీడీపీ ఇంచార్జి ఉగ్ర

కనిగిరి ప్రకాశం జిల్లా కనిగిరి లో సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయం లో టీడీపీ ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఎదురు తిరిగితే ఎవరిమీదనైనా కేసులు నమోదు చేస్తూ ప్రత్యేకతను చాటుకుంటుందని ఉగ్ర దుయ్యబట్టారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన మిడియా సమావేశంలో ఉగ్ర మాట్లాడు తూ భవిష్యత్తులో ఈ వైసీపీ ప్రభుత్వంలో ఇంకా ఎలాంటి దాడులు చూడవలసి వస్తుందేమో అని ఆందోళన వ్యక్తం చేశారు. వివేకా పై జరిగిన హత్యపై వైసీపీ చేస్తున్న అసత్యపు ప్రచారాలు చూస్తుంటే ఎంతటి దుర్మార్గపు రాజకీయాలు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చుఅన్నారు.వైసీపీ ప్రభుత్వాన్ని ఎదురిస్తే ఎవరిపైన అయినా కేసులు నమోదు చేస్తారు అనేదానికి ఆ కేసులో విచారణ చేస్తున్న సీబీఐ అధికారిపైనే కేసు పెట్టడం అన్నారు. వివేకా హత్య సంఘటన సమయంలో నారాసుర చరిత్ర అంటూ అసత్యపు ప్రచారం చేశారు.వారి అవసరాల కోసం ఎలాంటి అసత్యపు ప్రచారాలు అయినా చేస్తారు ఇప్పుడున్నది వారి ప్రభుత్వమే కదా చిన్నాన్నను హత్య చేసిన వారిని ఇంకా తేల్చని సీఎం ఎవరైనా ఉన్నారంటే అది మన ముఖ్యమంత్రికే దక్కుతుందివివేకానంద రెడ్డి జీవించి ఉంటే అవినాష్ రెడ్డికి అడ్డు అని హతమార్చారు అని తెలిపారు.కనిగిరిలో ఆర్ టి ఓ కార్యాలయం ఏర్పాటు చేయాలి అని విజ్ఞప్తి చేశారు.కనిగిరి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం.అలాగే రెవిన్యూ డివిజన్ ఏర్పాటుతో అన్ని కార్యాలయాలు వస్తాయి కానీ ఆర్ టి ఓ కార్యాలయం లేదు అని తెలిసింది.ఆ కార్యాలయం కూడా ఏర్పాటు చేయాలని సీఎం కు లేఖ వ్రాయనున్నట్లు తెలియజేశారు.నగర పంచాయతీ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో టీడీపీ నాయకులు వి వి ఆర్ మనోహరరావు, ఒంగోలు పార్లమెంటు తెలుగు మహిళ అధికార ప్రతినిధి కరణం అరుణ, మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు,ఎస్ టి ఆర్,బీసీ సెల్ అధ్యక్షులు చింతలపూడి తిరుపాలు, సీనియర్ నాయకులు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, మైనారిటీ నాయకులు రోషన్ సందాని, కరాటే యాసిన్, చిలకపాటి లక్ష్మయ్య, అచ్చాల రవి, ఆర్ టి ఆర్,చీకటి వెంకట సుబ్బయ్య, వెంకటేశ్వరరెడ్డి, గాయం రామిరెడ్డి, మోజేష్, షఢ్రఖ్, మధుబాబు, బడే, కరిముల్లా, తమ్మనేని భాస్కర్ రెడ్డి, సత్తి, ఎర్రయ్య, ఉంగరాల సాయిబు తదితరులు పాల్గొన్నారు.

## "ఎన్.ఎమ్.సి ఫర్ యు" ను సద్వినియోగం చేసుకోండి

### - కమిషనర్ దినేష్ కుమార్

నెల్లూరు నెల్లూరు నగర పాలక సంస్థ రూపొందించిన "ఎన్.ఎమ్.సి ఫర్ యు" అప్లికేషన్ ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి మొబైల్ లో డౌన్లోడ్ చేసుకుని, కార్పొరేషన్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ దినేష్ కుమార్ సూచించారు. సోమవారం నాడు కార్యాలయంలో జరిగిన స్పందనలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా జరగనున్న ఉత్తమ స్వచ్ఛ పట్టణం పోటీలలో నెల్లూరు నగర కార్పొరేషన్ ఉన్నత ర్యాంకు సాధించేలా ప్రజలంతా సహకరించాలని కోరారు. మరో పదిరోజుల్లో చివరి విడతగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి చెత్త సేకరణ వాహనాలు అందుకోనున్నామని, వంద శాతం డస్ట్ బిన్ ఫ్రీ నగరానికి ప్రణాళికలు సిద్ధం చేసామని తెలిపారు. తడి,పొడి, ప్రమాదకర వ్యర్థాల గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించినప్పుడే మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ సాధ్యమవుతుందని, చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలకు

# గుణదలలో రోడ్డు ప్రమాదం..వ్యక్తికి తీవ్రగాయాలు

విజయవాడ మార్చి 7, విజయవాడ గుణదల లో రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ ని కారు డీకొట్టింది. ఈ ప్రమాదం లో బైక్ పైన ఉన్న వ్యక్తి కి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడు స్థానికుడేనని గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. రాంవరప్పడు రింగ్ వైపు నుండి వస్తున్న కార్ యూటర్న్ చేస్తున్న బైక్ ను డీ కొట్టింది

# మహిళా దినోత్సవం సందర్భంగా పోలీసుల ర్యాలీ

ఏలూరు మార్చి 7,అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని లింగ వివక్షత లేని సమ సమాజ స్థాపన కొరకు ఈ క్వాలిటీ 3కే రన్ ను నిర్వహించామని జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ దేవ్ శర్మ అన్నారు. సోమవారం నాడు ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయం వద్దగల పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి గవర్నమెంట్ హాస్పిటల్ కోర్టు సెంటర్ ఫైర్ సెంటర్ జడ్పీ ఆఫీస్, యు కలెక్టరేట్ మీదుగా పోలీస్ గ్రౌండ్ చేరింది. ఈ ర్యాలీ లో లో మహిళా చట్టాలను గురించి అవగాహన కలిగిన ఫ్లెక్సీలను మరియు మహిళా సంరక్షణ కొరకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గురించి ప్లే కార్డులను ఈ ర్యాలీ లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ (యత్ర నార్యంతు పూజ్యతే తత్ర దేవత రమంతే) ఎక్కడ అయితే స్త్రీ ని గౌరవిస్తారో. అక్కడ సర్వ దేవతా మూర్తులు నిలయమై ఉంటారు అని, సమాజంలో లింగ వివక్షత లేకుండా ప్రతి ఒక్కరూ సమానముగా జీవించే హక్కును భారత రాజ్యాంగం ద్వారా కలిగి ఉన్నారని, స్త్రీల పట్ల వివక్షతను చూపరాదని అన్నారు.ఆధునిక సమాజములో మహిళాలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారు అని, గ్రామ వార్డ్ స్థాయిలో అభివృది కొరకు జిల్లాలో 1300 మంది హోం గార్డు మహిళా పోలీస్ సిబ్బంది పని చేస్తున్నట్లూ, శాంతికి మరో రూపమైన స్త్రీ మూర్తి, ఒక తల్లిగా, ఒక చెల్లిగా, ఒక భార్యగా అనేక రకములైన బాధ్యతలను నిర్వహిస్తున్న స్త్రీ మూర్తులను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను మార్చి 08 వ తేది నాడు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.రెడ్డి కాలేజీ, సోషల్ వెల్ఫేర్ హాస్టల్, సెంట్ తెరిస్సా కాలేజ్, సెంట్ ఆన్స్ కాలేజ్, సురేష్ బహుగుణ స్కూల్ విద్యార్థినులు గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి (మహిళా పోలీస్) ఈ ర్యాలీలో పాల్గొన్నారు

# మహిళలను గౌరవిద్దాం

కాకినాడ మార్చి 7,అంతర్జాతీయ మహిళా దినోత్సవం" కార్యక్రమాలలో భాగంగా ఈరోజు తూర్పుగోదావరి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సర్పవరం జంక్షన్ నుండి భానుగుడి జంక్షన్ వరకు 3 కే రన్ నిర్వహించారు. ఈ కార్యకమానికి అడిషినల్ ఎస్.పి. సత్యనారాయణ అధ్యక్షత వహించగా జిల్లా ఎస్పీ ఓ.రవీంద్రనాథ్ బాబు, కాకినాడ ఎంపి వంగ గీతా విశ్వనాథ్ లు ముఖ్యఅతిధులుగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. కాకినాడ నగర మేయర్ సుంకర శివప్రసన్న, కుడా ఛైర్మన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి విశిష్ట అతిధులుగా పాల్గొన్నారు. సర్పరవం జంక్షన్లో ?రపారంభమైన 3కె రన్ బోట్క్లబ్, నాగమలి తోట, జంక్షన్, జె.ఎన్.టి.యు., ఆర్.ఎం.సి. ఎస్.పి ఆఫీసు మీదుగా భానుగుడి సెంటర్ వరకు సాగింది.ఈసందర్భంగా భానుగుడి జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశం నందు జిల్లా ఎస్పీ ఓ.రవీంద్రనాథ్ బాబు, మాట్లాడుతూ ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని, అందుకే సమాజంలో మహిళలకు ఉన్న ప్రాధాన్యతే వేరని, ప్రేమానురాగాలకు స్త్రీ నిదర్శనమని, కావున ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని అన్నారు. ప్రపంచంలో మహిళల సేవలు మరువలేనివని, ప్రతి కుటుంబానికి మహిళే ఆధారమని, భారతదేశంలో అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యతనిస్తూ, వారి అభ్యున్నతికి, మహిళా సాధికారకతకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక గౌరవం కల్పించడం హర్షణీయమని, మహిళల రక్షణ మరియు భద్రత కై జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళలు ముందు ఉంటుందని అన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఎంతవరకైనా వెళ్తాం : పీఏసీ చైర్మన్ పయ్యావుల

అమరావతి మార్చ్ 7 టీడీపీ ఇదే దూకుడును భవిష్యత్తులోనూ కొనసాగిస్తుందని, ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఎంతవరకైనా వెళ్తామని పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. బీఏసీ సమావేశం అనంతరం ఆయన ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ అసత్యాలు మాట్లాడితే సస్పెండ్ చేస్తామంటూ.. బీఏసీలో సీఎం జగన్ మమ్మల్ని బెదిరించారన్నారు. తాము వేటినీ లెక్కచేయమన్నారు. గవర్నర్‌ని అగౌరవపరచలేదని, రాజ్యాంగ వ్యవస్థల్ని కించపరుస్తున్న గవర్నర్‌ని మాత్రమే గోబ్యాక్ అన్నామని తెలిపారు.వయస్సు గురించి వైసీపీ నేతలు మాట్లాడడం విడ్డూరంగా ఉందని పయ్యావుల అన్నారు. చంద్రబాబును అసెంబ్లీలో అవమానించినప్పుడు.. వైసీపీ నేతలకు వయస్సు గుర్తుకురాలేదా? అని ప్రశ్నించారు. వైసీపీ నేతలకు శాశ్వతంగా హైదరాబాదే రాజధాని అని అన్నారు. నాలుగో రాజధానిగా హైదరాబాద్‌ను పెట్టుకుంటారేమో? అని అనుమానం వ్యక్తం చేశారు. కోర్టు మెట్టికాయలు వేసినా వైసీపీకి బుద్ధి రావడం లేదన్నారు. హైదరాబాద్‌లో కేసీఆర్‌కు సహాయపడేందుకే ఈ కార్యక్రమాలు చేస్తున్నారని, భవిష్యత్తులో శాశ్వతంగా హైదరాబాద్‌లోనే ఉంటారని పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు.



# స్పందన కార్యక్రమానికి వినతుల వెల్లువ

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమానికి అందిన వినతులను సత్వరమే పరిష్కరిస్తాము**
**స్పందన కార్యక్రమంలో విన్నవించే విన్న తులలో విన్నతి దారుల ఆధార్ కార్డు నెంబరు మరియు సెల్ ఫోన్ నెంబర్లు ఖచ్చితంగా నమోదు చేయాలి**
**నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**



నంద్యాల మార్చి 07 ( విభారె) స్పందన కార్యక్రమానికి18 వినతులు అందినాయి అని నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.సోమవారం నంద్యాల సబ్ కలెక్టర్ కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమము నిర్వహించారు ఈకార్యక్రమం లో నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్. సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనాధికారి హరినాథ్ రావు .లతోకలసి వినతిదారుల నుండి వినతులు స్వీకరించారు.అనంతరం సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో విన్నవించే విన్న తులలో విన్నతి దారుల ఆధార్ కార్డు నెంబరు మరియు సెల్ ఫోన్ నెంబర్లు ఖచ్చితంగా నమోదు చేయాలి అని అన్నారు. ఈరోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన వినతి దారులకు ముఖ్యంగా తెలియజేయడమేమనగా మీ పరిధిలోని సచివాలయం నందు మరియు మండల తహాశీల్దార్ వారి కార్యాలయం నందు కూడా వినతులు స్వీకరించబడతాయి అక్కడ పరిష్కారం దొరకనప్పుడు మాత్రమే డివిజన్ లోని సబ్ కలెక్టర్ కార్యాలయం నకు రావాలన్నారు .నంద్యాల పట్టణం బయటి పేట గ్రామ నివాసి ఐ పుష్పలత. నేను బయటిపేట లోని ఇంటి నెంబర్- 1-427-2బిఎ నందు నివాసం ఉంటున్నాను నాకు ప్రభుత్వం వారు మూలసాగరం పొలిమేరలో సర్వే నంబర్ 23.నుండీ28. విస్తీర్ణంలో 2.సెంట్లు భూమిని ఇచ్చియున్నారు. కానీ పలుకూరు బండ మనోహర్. ఆక్రమించుకున్నారు దయతో న్యాయం చేయగలరు.నంద్యాల పట్టణం కొలిమి పేట నివాసి చెనలక్ష్మి ప్రభుత్వం వారు 2008 సంవత్సరం నవంబర్ నెల 17వ తారీఖున నాకు శిల్పా నగర్ నందు ఒక సెంటు స్థలం ఇచ్చారు 2020 సంవత్సరము మార్చి నెలలో గృహ నిర్మాణం కొరకు రుణం కూడా మంజూరు చేశారు కానీ అనివార్య పరిస్థితులవల్ల గృహము నిర్మించలేకపోయాను స్థలాన్ని సుబ్బారావు అనే వ్యక్తి ఆక్రమించుకున్నాడు దయతో న్యాయం చేయండి.నంద్యాల పట్టణం ఆర్ ఎస్ రోడ్డు ప్రాంతంలో నివాసం ఉంటున్న శాంతాబాయి. మాకు ఆర్ఎస్ రోడ్డు నందు షాప్ కలదు ఈ షాప్ ను ఈర్ల మారుతి వరప్రసాద్ అను వ్యక్తి కి2021 వ సంవత్సరం 28వ తేదీన బాడుగ కొరకుగాను ఇచ్చి ఉన్నాను కానీ బాడుగ ఇవ్వడం లేదు షాపులు ఖాళీ చేయడం లేదు దయతో నాకు న్యాయం చేయండి .కార్యక్రమానికి ఎక్కువ శాతం భూ తగాదాల గురించి. భూములను ఆన్లైన్లో నమోదు చేయించాలని. భూములను ఆక్రమించుకున్నారని. భూములను కొలతలు వేయించి అడంగల్ నందు భూముల వివరాలు నమోదు చేయాలని. పాణ్యం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం పక్కనే పూలమల వేయుటకు కూడా వీలులేని విధంగా పి హెచ్ సి సెంటర్ ను నిర్మించుచున్నారు పూల మాల వేయుట కు వెళ్లకుండా ఉండేలా విగ్రహం చుట్టూ గోతులు తీస్తున్నారు దయతో పరిశీలించగలరు . అని కోరుతూ తదితర వినతులు అందినాయి అన్నారు. ఈరోజు జరిగిన స్పందన కార్యక్రమాని కి18 వినతులు అందినాయని అన్నారు.ఈ కార్యక్రమంలో . సబ్ కలెక్టర్ కార్యాలయం ఏ ఎస్ ఓ . ఆచారి .డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయము సిబ్బంది. డి ఆర్ డి ఎ అసిస్టెంట్ మేనేజర్ బాబురావు . మున్సిపల్ కార్యాలయ సిబ్బంది. ఆర్డబ్ల్యూఎస్. బి నబిరసూల్. ఎస్ ఆర్ బి సి జె. ఇ.జ్యోతి . లైబ్రేరియన్ బషీర్ అహ్మద్ .హరీశ్ ౦ఇ జీజూవలితిటఇ. హౌసింగ్ సిబ్బంది రామ సుబ్బన్న .తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ను కలిసిన డాక్టర్ కాకరవాడ



నందికొట్కూరు. మార్చి 07 ( విభారె) తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు విజయవాడలోని ఆయన నివాసంలో నందికొట్కూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకట స్వామి గౌరవపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గురించి చర్చించడం జరిగింది. గతంలో తెలుగుదేశం పార్టీ ఓటమికి గల కారణాలను వాటి వైఫల్యాలను మరియు భవిష్యత్తు ప్రణాళికలు చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా నారా లోకేష్ బాబు గారు మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలో 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయబావుటా ఎగురవేయాలని, పార్టీ అభివృద్ధికి పట్టుదలతో కృషి చేయాలని, తెలుగుదేశం కార్యకర్తలకు అండగా నిలిచి మనో ధైర్యాన్ని నింపాలని, అదేవిధంగా ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను, కార్యక్రమాలను, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి చైతన్యం పరచి ఈ దుర్మార్గపు, రాక్షస పాలన అంతం వరకు కార్యదీక్ష పరులై, ప్రజల వెంటే ఉంటూ, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని వారు అన్నారు. డా కాకరవాడ చిన్న వెంకట స్వామి మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తుది శ్వాస వున్నంత వరకు శాయశక్తులా కృషి చేస్తామని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని, ప్రజలకు, తెలుగుదేశం కార్యకర్తలకు అండగా నిలుస్తామని, వైసీపీ ఆగడాలను, దౌర్జన్యాలను మరియు దళితులపై జరిగే దాడులను ఎదుర్కొంటామని, వారికి అండగా నిలుస్తామని మళ్లీ చంద్రబాబు నాయుడు సీఎంగా చేసేంతవరకు అవిశ్రాంతంగా కృషిచేస్తామని, పార్టీ కోసం అంకిత భావంతో పని చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాధవ నాయుడు ,టిడిపి నాయకులు ౹ా. మొహిదీన్ , సుల్తాన్ పాల్గొన్నారు..

## అక్రమ కట్టడాలను తొలగించాలి :: టి ఎన్ ఎస్ ఎఫ్

. ఎమ్మిగనూరు మార్చి 07 ( విభారె) ఎమ్మిగనూరు వివర్స్ కాలనీలోని మైదానంలో అక్రమంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరుతూ ఈ రోజు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన స్పందనలో మున్సిపల్ కమిషనర్ కృష్ణ గారికి1 మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు టీఎన్ఎస్ఎఫ్ కమిటీ నాయకులు మాదిగ నాగరాజు, సురేంద్ర రెడ్డి, రాజశేఖర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మాదిగ నాగరాజు మాట్లాడుతూ–మైదానంలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని,లేని పక్షంలో నిర్మాణాలు తొలగించే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. దీనిపై స్పందించిన కమిషనర్ కృష్ణ మైదానంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈకార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ కమిటీ నాయకులు రమేష్ నాయుడు,అర్జున్,శ్రీను,గోవర్ధన్ నాయుడు నీలకంఠ,బెస్త రాజు,ప్రవీణ్,సలీం,బేతలమాబాషా,రాంపురం రఫీక్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొణిదెల ఉన్నత పాఠశాలకు స్కానర్ వితరణ

**పాఠశాల అభివృద్ధి కి దాతలు ముందుకు రావాలి**
**ప్రధాన ఉపాధ్యాయులు హనుమంతరావు**

నందికొట్కూరు. మార్చి 07 ( విభారె) నందికొట్కూరు మండలం లోని కొణిదెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి, నాగటూరు గ్రామ నివాసి, కర్నూలు లో లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న తేళ్ల కుమార గిరి రెడ్డి వారి తండ్రి స్వర్గీయ తేళ్ల సుబ్బారెడ్డి 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్కానర్ ను బహూకరించారు. ఈ స్కానర్ ను కుమారగిరి రెడ్డి తరపున వారి మామ యళ్ళటూరు అశోక్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంత రావు కు అందజేశారు. పాఠశాలకు ఉపయోగ పడేలా స్కానర్ ను అందజేసిన దాతకు ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ పెరుమాళ్ల, స్టాఫ్ సెక్రటరీ నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు ఖాజా హుస్సేన్, మహమ్మద్ రఫీ, శ్రీనివాన రెడ్డి,యళ్ళన్న, బోధ నేతర సిబ్బంది గఫూర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# తరగని గ్లామర్ .. తగ్గని ఛాన్సులు .. ఖుష్బూ సొంతం!



సాధారణంగా వయసుతో పాటే గ్లామర్ తగ్గుతూ ఉంటుంది .. గ్లామర్ తో పాటే అవకాశాలు కూడా తగ్గుతూ ఉంటాయి. కానీ కొంతమంది హీరోయిన్ల విషయంలో మాత్రం వయసు పెరిగినా వన్నె తగ్గదు. కొత్తగా ఎంతమంది ఎంట్రీ ఇస్తున్నా వీరికి వచ్చే ఛాన్సులు ఆగవు.అలాంటి కథానాయికల జాబితాలో ఖుష్బూ ఒకరు. 80 - 90లలో గ్లామర్ అంటే ఇది అని వెండితెరకి పరిచయం చేసిన కథానాయిక ఆమె. అప్పట్లో అందరూ ఆమె అభిమానులే .. ఆరాధకులే. తెరపై ఖుష్బూ కనిపిస్తే పొద్దుతిరుగుడు పూలను పేర్చినట్టుగా కళకళలాడుతూ కనిపించేది.తెలుగు తెరకి వెంకటేశ్ 'కలియుగ పాండవులు' సినిమాతో ఆమె పరిచయమైంది. ఆ తరువాత నాగార్జున సరసన నాయికగా చేసిన 'కిరాయిదాదా' సినిమా కూడా ఆమెకి మంచి సక్సెస్ ను తెచ్చిపెట్టింది. అయితే ఆ తరువాత తెలుగు తెరపై ఆమె హవా కొనసాగలేదు.అందుకు కారణం అవకాశాలు లేకపోవడం .. రాకపోవడం కాదు. తమిళంలో వరుస అవకాశాలు ఉక్కిరిబిక్కిరి చేయడమే. తమిళ దర్శక నిర్మాతలు .. అభిమానులు ఆమెకి మరో సినిమాలో చేసే సమయం ఇవ్వలేదు. అక్కడ వరుస విజయాలతో ఆమె తిరుగులేని కెరియర్ ను కొనసాగించింది.తమిళంలో ఎంతోమంది హీరోయిన్లు స్టార్ డమ్ ను అందుకున్నారు. కానీ వాళ్లలో ఖుష్బూ స్థానం ప్రత్యేకం. ఆమె అందచందాలకు ముచ్చటపడిన అభిమానులు ఆమెకు గుడి కూడా కట్టేశారు. అంతటి క్రేజ్ ను సొంతం చేసుకున్న ఆమె ఆ గ్లామర్ ను ఇప్పటికీ అలాగే కాపాడుకుంటూ వస్తోంది.అందువల్లనే అవకాశాలు ఆమెను పట్టుకుని వ్రేళ్లాడుతూనే ఉన్నాయి. తెలుగులో 'స్టాలిన్' సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చిన ఆమె ఆ తరువాత 'యమదొంగ' .. 'అజ్ఞాతవాసి' సినిమాల్లోను ముఖ్యమైన పాత్రలను పోషించింది. ఇక ఆమె ముఖ్యమైన పాత్రను పోషించిన 'ఆడవాళ్లు మీకు జోహార్లు' సినిమా ఈ రోజునే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో రష్మిక తల్లిగా తన పాత్ర ఆడియన్స్ కి వెంటనే కనెక్ట్ అవుతుందనే బలమైన నమ్మకంతో ఆమె ఉంది.ఇక గోపీచంద్ హీరోగా శ్రీవాస్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాలోను ఆమె ఒక కీలకమైన పాత్రను పోషిస్తోంది. మరో రెండు తెలుగు సినిమాలు చేతిలో ఉన్నట్టుగా తెలుస్తోంది. చూస్తుంటే టాలీవుడ్ పై ఖుష్బూ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టుగానే కనిపిస్తోంది.

# మళ్లీ ట్రాక్లోకి వచ్చేస్తున్న పుష్పరాజ్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప ది రైజ్' పాన్ ఇండియా వైడ్ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచి తన కష్టానికి తగ్గ ఫలితాన్ని అందించింది. రెండు భాగాలుగా తెరపైకి రానున్న ఈ మూవీ ఫస్ట్ పార్ట్ ఊహించని స్థాయిలో వసూళ్లని రాబట్టడమే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో బన్నీకి మంచి పేరు తెచ్చిపెట్టింది.



అల్లు అర్జున్ పుష్పరాజ్ పాత్రలో సినిమాని వన్ మ్యాన్ ఆర్మీగా నడిపించిన తీరు శ్రీవల్లి పాటలో పలికించిన మేనరిజమ్స్ వెరసి సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని విశేషంగా ఆకట్టుకుంది.ఊహించని స్థాయిలో తెలుగు దక్షిణాదిని మించి ఉత్తరాదిలో 'పుష్ప' వసూళ్ల వర్షం కురిపించడం.. 100 కోట్లకు మించి కలెక్ట్ చేయడం ట్రేడ్ వర్గాలని విస్మయానికి గురిచేసింది. తన పంథాకు పూర్తి భిన్నంగా డీగ్లామర్ గా ఊరమాసీవ్ పాత్రలో నటించిన మూవీ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలవడమే కాకుండా తనని పాన్ ఇండియా స్టార్ గా మార్చడంతో బన్నీ ఆ ఆనందాన్ని గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతో కలిసి సెలబ్రేట్ చేసుకుంటున్నారు.సినిమా రిలీజ్ తరువాత దుబాస్ లో విశ్రాంతి తీసుకున్న బన్నీ ప్రస్తుతం ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా వృశీకేష్ లో పర్యటిస్తున్నారు. వారం పాటు అక్కడే వుండి వివిధ క్షేత్రాలని దర్శించి తిరిగి ఈ వారాంతంలో హైదరాబాద్ చేరుకోనున్నారు. వచ్చే వారం దర్శకుడు సుకుమార్ తో బన్నీ ప్రత్యేకంగా సమావేశం కాబోతున్నారట. పార్ట్ 2కు సంబంధించిన స్క్రిప్ట్ చర్చల్లో పాల్గొంటారట. ఆ తరువాత వారం నుంచి ఫైనల్ డ్రాఫ్ట్ ని పూర్తి చేసి ఏప్రిల్ నుంచి షూట్ కి వెళ్లడానికి రెడీ అవుతున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి.అయితే ఫైనల్ స్క్రిప్ట్ పర్ఫెక్ట్ గా లాక్ అయిన తరువాతే షూట్ కి వెళ్లాలని బన్నీ సుక్కు అనుకుంటున్నారట. ఇప్పటికే మేకర్స్ 'పుష్ప 2'లో కీ రోల్ పోషిస్తున్న మలయాళ నటుడు ఫాహద్ ఫాజిల్ డేట్స్ ని ఫైనల్ చేసేశారట.ఇతర చిత్రాలతో బిజీగా వుండటంతో ఫాహద్ తన రోల్ డేట్స్ కి సంబంధించి ఇప్పటికే మేకర్స్ కి తెలియజేశారట. ఫాహద్ తో పాటు సునీల్ అనసూయ కూడా కీలక పాత్రలని పోషించబోతున్నారు. పార్ట్ 1లో సునీల్ కొంత వరకు మెరిసినా అనసూయ పాత్రకు పెద్దగా స్కోప్ లేదు. కానీ పార్ట్ 2లో మాత్రం ఫాహద్ తో పాటు ఈ ఇద్దరి పాత్రలకు స్కోప్ వుంటుందని తెలిసింది.ఫస్ట్ పార్ట్ కి అందించిన పాటలు నేపథ్య సంగీతానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించడంతో పార్ట్ 2ని కూడా అంతకు మించిన స్థాయిలో అదరగొట్టాలని దేవిశ్రీప్రసాద్ ప్లాన్ చేసుకుంటున్నాడట. ఇప్పటికే కొన్ని పాటలకు సంబంధించిన ట్యూన్స్ని పూర్తి చేసిన దేవి ప్రస్తుతం హైదరాబాద్ లో వరుసగా మ్యూజిక్ సిట్టింగ్స్ వేస్తున్నారని తెలిసింది. ఇక ఫైనల్ స్క్రిప్ట్ లో మరిన్ని మార్పులు చేసి సినిమాని త్వరలోనే పట్టాలెక్కించాలని దర్శకుడు సుకుమార్ మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# భల్లాలదేవుడు సై.. బట్ శేఖర్ కమ్ముల నైనై..



భల్లాలదేవ రానా మళ్లీ జోరు పెంచేశారు. పవన్ స్టార్ పవన్ కల్యాణ్ తో కలిసి 'భీమ్లానాయక్'లో డానియల్ శేఖర్ గా అదరగొట్టిన విషయం తెలిసిందే. సాగర్ కె. చంద్ర డైరెక్షన్ లో సూర్య దేవర నాగవంశీ నిర్మించిన ఈ చిత్రానికి మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ మాటలు స్క్రీన్ ప్లే అందించిన ప్రధాన బలంగా నిలిచారు.మలయాళ సూపర్ హిట్ ఫిల్మ్ 'అయ్యప్పనుమ్ కోషియుమ్' ఆధారంగా రూపొందిన ఈ చిత్రం ఫ్యాన్స్తో పాటు థియేటర్లకు పండగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. గత నెల 25న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని సాధిస్తూ సంచలనాలు సృష్టిస్తోంది.ఈ సక్సెస్ ని ఎంజాయ్ చేస్తున్న రానా దగ్గుబాటి ఈ మూవీ ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. రిలీజ్ కు ముందు చాలా వరకు అందుబాటులో లేని రానా 'భీమ్లానాయక్' రిలీజ్ తరువాత ఈ మూవీ ప్రమోషన్స్ లో చురుగ్గా పాల్గొంటున్నారు.సినిమాలో పవన్ తో పోటాపోటీగా తన పాత్రని మలిచిన తీరు తన అభిమానులకు నచ్చడంతో చాలా హ్యాపీగా ఫీలవుతున్న రానా ఈ సందర్భంగా పలు మీడియా సంస్థలతో మాట్లాడుతూ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ లకు సంబంధించిన ఆసక్తికర విషయాల్ని వెల్లడించారు.ఈ సందర్భంగా రానా 'లీడర్' సీక్వెల్ పై .. దర్శకుడు శేఖర్ కమ్ములపై పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. పన్నెండేళ్ల క్రితం రానా హీరోగా 'లీడర్' మూవీతో పరిచయమయ్యారు. సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల డైరెక్ట్ చేసిన పొలిటికల్ థ్రిల్లర్ హీరోగా రానాకు మంచి పేరు తెచ్చిపెట్టింది.అర్జున్ ప్రసాద్ పాత్రలో రానా కనిపించిన తీరు ఆ పాత్రలో ఒదిగిపోయిన విధానం ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంది. పొలిటికల్ నేపథ్యంలో రూపొందిన చిత్రాల్లోనే ఇదొక క్లాసిక్ అని అంతా అన్నారు.ఇప్పటికీ దీనికి సీక్వెల్ చేస్తే చూడాలని చాలా మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముందు ఈ కథని శేఖర్ కమ్ముల వేరే వాళ్లతో చేయాలనుకున్నారట. కానీ కమర్షియల్ ఎలిమెంట్స్ ని మరింతగా జోడించాలని భారీ మార్పులు చెప్పడంతో ఆ మార్పులు చేయడం ఇష్టం లేక శేఖర్ కమ్ముల చివరికి రానాతో చేశాడట.ఇదిలా వుంటే ఈ చిత్రానికి సీక్వెల్ గా 'లీడర్ -2' ని త్వరలోనే చేస్తామంటూ అరణ్య లవ్ స్టోరీ చిత్రాల సమయంలో శేఖర్ కమ్ముల చెప్పుకొచ్చారు. దీంతో మళ్లీ ఇన్నాళ్లకు 'లీడర్' సీక్వెల్ పై చర్చ మొదలైంది.తాజాగా ఈ ప్రాజెక్ట్ పై రానా స్పందించారు. 'భీమ్లానాయక్' ప్రమోషన్ లో బిజీగా వున్న రానా 'లీడర్' సీక్వెల్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శేఖర్ కమ్ముల 'లీడర్' సీక్వెల్ గురించి చెప్పారు. రెండు మూడు సీన్ లు చెప్పేసి మళ్లీ సైలెంట్ అయిపోతున్నారు. దీన్ని ఎప్పుడు పూర్తి చేస్తారో ఆయన చేతుల్లోనే వుంది' అని క్లారిటీ ఇచ్చారు.అంటే సీక్వెల్ చేయడానికి తాను రెడీగా వున్నానని కానీ శేఖర్ కమ్ముల మాత్రం ఇంకా ఏమీ తేల్చడం లేదని రానా ఇండైరెక్ట్ గా చెప్పడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. మరి రానా వ్యాఖ్యలపై శేఖర్ కమ్ముల ఏమంటారో చూడాలి అంటున్నాయి టాలీవుడ్ వర్గాలు.

# ఎప్పుడూ యవ్వనంగా మెరిసిపోవడానికి ఈ ఒక్కదాన్ని ఉపయోగించండి ..!



అనేక రకాల కూరగాయలు ఉన్నప్పటికీ, వాటిలో కొన్ని మాత్రమే శరీరమంతా ఆరోగ్యంగా ఉంచుతాయి. ఎక్కువ రోజులు అనారోగ్యానికి గురికాకుండా యవ్వనంగా ఉండటానికి కొన్ని మార్గాలు ఉన్నాయి. కానీ, "సరళమైన" మార్గాలను మనము ఎల్లప్పుడూ ఇష్టపడతాము మరియు ప్రస్తుత సైన్స్ ఈ ప్రయోజనాన్ని కేవలం ఒక సాధారణ చిట్కాతో సాధించవచ్చని కనుగొన్నారు.సాధారణ శరీరంతో మనం ఎక్కువ కాలం యవ్వనంగా ఉండడం నిజంగా ఆశ్చర్యంగా ఉంది. ఈ భాగాన్ని చాలా చోట్ల సులభంగా చూడవచ్చు. ఉడికించి తినగలిగే అనేక రకాల ఆహారాలు ఉన్నప్పటికీ, అవి చాలా పోషకమైనవి.వాటిలో ముఖ్యంగా పుట్టగొడుగు ఒకటి.ఇంట్లో ఈ పుట్టగొడుగు కలిగి ఉండటం వలన మీరు ఎల్లప్పుడూ యవ్వనంగా ఉన్నారని నిర్ధారిస్తుంది. ఇప్పుడు మనం పుట్టగొడుగు గురించి, వాటిలోని బ్యూటీ, హెల్త్ బెనిఫిట్స్ గురించి తెలుసుకుందాంపుట్టగొడుగులలో సెలీనియం, విటమిన్ డి, యాంటీఆక్సిడెంట్లు, రాగి మరియు పొటాషియం వంటి వివిధ ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది ఇతర ఆహారాల కంటే ఎక్కువ పోషకాలను కలిగి ఉంటుంది. వంట కోసం ఉపయోగించే పుట్టగొడుగులు, మనం అనుకున్నదానికంటే ఎక్కువ ప్రయోజనాలను కలిగి ఉంటాయి.మీ ముఖానికి ఎక్కువ సమస్యలు రాకుండా ఒక పుట్టగొడుగు సరిపోతుంది. వారానికి ఒకసారైనా పుట్టగొడుగులను మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీ ముఖ సౌందర్యం తగ్గదు. ఇది చర్మం దెబ్బతినడాన్ని కూడా నివారిస్తుంది.పుట్టగొడుగు మన ఆరోగ్యానికి మాత్రమే కాకుండా, మన చర్మం మరియు జుట్టుకు కూడా ఉపయోగపడే పోషకాలతో నిండి ఉంది. ఇది వెర్రి అనిపించినప్పటికీ, పుట్టగొడుగు రసాన్ని బాహ్యంగా పూయడం మన బాహ్య రూపాన్ని పెంచడానికి చాలా సహాయపడుతుంది. వాస్తవాన్ని మరింత లోతుగా చూద్దాంపుట్టగొడుగులో గొప్ప శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. అంతేకాక, ఇది యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. అందువల్ల, మీరు పుట్టగొడుగు సారాలను సమయోచితంగా ఉపయోగిస్తే, మీ చర్మం అన్ని రకాల మంటలను ఎదుర్కోగలుగుతుంది, దాని ఫలితంగా ఏర్పడే అనేక ఇతర చర్మ సమస్యలను ఎదుర్కొంటుంది.పుట్టగొడుగు యొక్క యాంటీమైక్రోబయల్, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలు చర్మ వ్యాధులకు నమ్మకమైన ఎంపికగా చేస్తాయి. రోసేసియా, తామర, సోరియాసిస్ మొదలైనవాటిని నయం చేయడానికి ఉద్దేశించిన అనేక వాణిజ్య చర్మ ఉత్పత్తులు ఉన్నాయి. పుట్టగొడుగు సారాలను కలిగి ఉన్నట్లు పిలుస్తారు.శాస్త్రవేత్తల ప్రకారం, పుట్టగొడుగులో ఒక నిర్దిష్ట పాలిసాకరైడ్ ఉంటుంది, ఇది హైలురోనిక్ ఆమ్లంతో సమానంగా ఉంటుంది. మన శరీరం యొక్క అంతర్గత మాయిశ్చరైజర్ కావడం వల్ల, ఈ ఆమ్లం మన చర్మానికి తగినంత ఆర్ద్రీకరణను అందిస్తుంది మరియు దానిని బొద్దుగా చేస్తుంది. అదే విధంగా, పుట్టగొడుగులోని పాలిసాకరైడ్ కంటెంట్ మన చర్మాన్ని తేమగా ఉంచుతుంది, దానిని మృదువుగా మార్చి, బొద్దుగా ఉండే ప్రభావాన్ని ఇస్తుంది.సింథటిక్ ఎక్స్ఫోలియేటర్స్ లేదా స్క్రబ్లకు షిటాకే అదుతేమైన సహజ ప్రత్యామ్నాయంగా పనిచేయగల పుట్టగొడుగుల యొక్క కొన్ని జాతులు ఉన్నాయి.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190